తీన్మార్
తెలుగు దినపత్రిక

# కార్పొరేట్లకు వరాలు... ప్రజలకు భారాలు

రాష్ట్రంలోని కోటి 89 లక్షల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధమైంది. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ప్రక్రియ ప్రారంభమైంది. వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు క్రమంగా ఎసరుపెడతారు. సెల్‌ఫోన్ మాదిరిగానే ముందు డబ్బు చెల్లించి కరెంట్ బ్యాలెన్స్ వేయించుకుని విద్యుత్ వినియోగించుకునే విధానం రానున్నది. వ్యవసాయ విద్యుత్ పేరుతో అదానీ కంపెనీతో 30 సంవత్సరాలు పాటు 7 వేల మెగా వాట్ల విద్యుత్ ఒప్పందాన్ని గుట్టు చప్పుడు కాకుండా చేసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో, వాతావరణంలో వచ్చిన మార్పుల వలన ప్రతి కుటుంబంలోనూ, సంస్థలోనూ విద్యుత్ వినియోగం రోజురోజుకీ అధికమవుతున్నది. గతంలో ప్రభుత్వ రంగానికే పరిమితమైన విద్యుత్ క్రమంగా ఉత్పత్తి మొదలుకొని పంపిణీ వరకు బడా కంపెనీల పరమవుతున్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ చట్ట సవరణలు, సంస్కరణల ముసుగులో అడ్డగోలు దోపిడీకి అవకాశం కల్పిస్తున్నది. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయింది. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని, ఇక బాదుడు ఉండదని, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందరికి అందిస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) తిరగ రాస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. కానీ అది జరగలేదు. దొడ్డి దారిన జగన్ మార్కు బాదుడు ఈ 44 నెల కాలంలో దొడ్డిదారిన విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. గత సంవత్సరం స్లాబులు మార్చి, రేట్లు పెంచి ప్రత్యక్షంగా 1400 కోట్ల రూపాయల భారం వేశారు. 2014 నుండి 19 వరకు వినియోగించుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా, సరిపోలేదని చెప్పి ట్రూ అప్ చార్జీల పేరుతో అదనంగా 2820 కోట్ల రూపాయలు వడ్డించారు. ఆరు నెలల క్రితం ప్రారంభమైన ఈ వసూళ్లు మరో 30 నెలలు కొనసాగుతాయి. మరో రూ. 896 కోట్ల ట్రూఅప్ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. అదనపు డిపా జిట్లు, పెనాల్టీలు, విద్యుత్ సుంకం, స్థిరచార్జీల పేరుతో కనపడకుండా పీక్కు తింటున్నారు. చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలు, చిన్న పరిశ్రమలు, స్థానిక సంస్థలను వదిలిపెట్టకుండా చార్జీలు పెంచేశారు. ఈ భారం పరోక్షంగా సాధారణ ప్రజలపైనే పడుతుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలు, ఇతరులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించే విద్యుత్తుకు తూట్లు పొడుస్తున్నారు.

2023–24 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణీ సంస్థలు తమ వార్షిక ఆదాయ నివేదికలను విద్యుత్ నియంత్రణ మండలి (ఇఆర్‌సి) ముందు ఉంచారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో మండలి దీనిపై ఆన్‌లైన్‌లో బహిరంగ విచారణ జరుపనున్నది. సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పుల వలన విద్యుత్ చౌకగా ఉత్పత్తి చేయవచ్చు. కరెంటు చార్జీలు తగ్గించవచ్చు. భారాలు వేయవలసిన అవసరమే లేదు. కానీ పాలకులు చార్జీలు పెంచుతూనే వున్నారు. ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ భారాలు ఎందుకు పెరుగుతున్నాయి? ఎవరు కారణం? పరిశీలిద్దాం. సాధారణ ప్రజలకు అర్థం కాని రీతిలో విద్యుత్ ఉత్పత్తికి అయిన ఖర్చును పూర్తిగా ప్రజల నుండే రాబట్టే పద్ధతిలో విద్యుత్ రేట్లు ప్రతిపాదించారు. భారీ పరిశ్రమలపై 697 కోట్ల రూపాయల ఛార్జీల పెంపు ప్రతిపాదించారు. ఆదాయం కంటే ఖర్చు 12,792 కోట్ల రూపాయలు అదనంగా ఉంటుందని లోటు తేల్చారు. ఈ లోటును ఎలా భర్తీ చేస్తారో చెప్పలేదు. ప్రభుత్వం ఈ లోటు భరించకపోతే, దొడ్డి దారిన ప్రజలపై ఏదో ఒక రూపంలో భారం వేసే ప్రమాదం ఉంది. ఇదే కాకుండా 2020 నుంచి 2023 వరకు ప్రతి మూడు నెలలకు అదనపు ఖర్చులు లెక్కించి మళ్లీ ట్రూ అప్ చార్జీలు జనం నెత్తిన వేస్తారు.కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రమాదకర విద్యుత్ సంస్కరణలను ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వాటికి దాసోహం అంటున్నది. రాష్ట్రంలోని కోటి 89 లక్షల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధమైంది. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ప్రక్రియ ప్రారంభమైంది. వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు క్రమంగా ఎసరుపెడతారు. సెల్‌ఫోన్ మాదిరిగానే ముందు డబ్బు చెల్లించి కరెంట్ బ్యాలెన్స్ వేయించుకుని విద్యుత్ వినియోగించుకునే విధానం రానున్నది. వ్యవసాయ విద్యుత్ పేరుతో అదానీ కంపెనీతో 30 సంవత్సరాలు పాటు 7 వేల మెగా వాట్ల విద్యుత్ ఒప్పందాన్ని గుట్టు చప్పుడు కాకుండా చేసుకున్నారు.రాష్ట్రంలో బడా కంపెనీలు 29 పంప్డ హైడ్రో స్టోరేజ్ ప్లాంట్లను పెట్టనున్నాయి. ఈ సంస్థలు 33,240 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి. కృష్ణపట్నంలోని అధునాతన ప్రభుత్వ థర్మల్‌ప్లాంటును అదానీ వంటి బడా కంపెనీలకు కట్టబెట్టటానికి రంగం సిద్ధమయ్యింది. ఇప్పటికే విద్యుత్ మిగులు ఉందని పంపిణీ సంస్థలు ప్రకటించాయి. భవిష్యత్తులో ఈ బడా కంపెనీలు అందించే విద్యుత్ కూడా వస్తే దీన్నంతా ఎవరు వినియోగించాలి? ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా మూత వేసి, బడా కంపెనీలకు దోచుకునే అవకాశం కల్పించే కుట్ర ఇది. అవి ఇష్టారాజ్యంగా రేట్లు నిర్ణయిస్తే ఆ భారం మళ్లీ వినియోగదారులపైనే పడుతుంది. విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వినియోగించే బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం క్రమంగా అదానీ తదితర కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. విదేశాల్లో సైతం ఈ కంపెనీలు గనులు కొనేశాయి. బొగ్గు సరఫరా చేసే పోర్టులు వీరి చేతుల్లోకి వచ్చేసాయి. బొగ్గు కృత్రిమ కొరత సృష్టించారు. రేట్లు పెంచే శారు. దేశంలో బొగ్గు నిల్వలు ఉన్నా ఆరు శాతం బొగ్గును విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. ఆ భారం వేసేది ప్రజల పైనే. సహజ వాయువుతో విద్యుత్ తయారుచేస్తారు. ఆ గ్యాస్‌ను మన రాష్ట్రంలో ఉన్న కంపెనీలకు కేంద్రం కేటాయించక పోవడంతో ఆ కంపెనీలు మూతపడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా, నిర్ణయించిన ఫిక్స్డ్ చార్జీలు డబ్బు చెల్లించాల్సిందే.ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు విద్యుత్ ఉత్పత్తికి అవకాశం వున్నా దాన్ని నిలిపివేసి, దీర్ఘకాలిక ఒప్పందాల పేరుతో ప్రైవేట్ సంస్థల నుండి అధిక రేట్లు పెట్టి విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. 2022–23 తొలి 6 నెలల్లోనే 24 గంటల సరఫరా సాకుతో ప్రైవేట్ విద్యుత్ కంపెనీల నుంచి 3590 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను అదనంగా రూ.1600 కోట్లు చెల్లించి కొనుగోలు చేశారు.

# ఘనంగా అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ జన్మదిన వేడుక

– నిర్వహించిన అల్లిక యువసేన..
– చిత్రపటానికి పాలాభిషేకం

కూసుమంచి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు బీఎస్పీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ 51 వ జన్మదిన వేడుక కూసుమంచి మండల కేంద్రంలో అల్లిక యువసేన అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లిక యువసేన నాయకులు గ్రామస్తుల సమక్షంలో కక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్స్ పంపిణీ చేశారు.

అనంతరం అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్బంగా అల్లిక యువసేన నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పాలేరు గడ్డపై నీలి జెండా ఎగరేలా ఎస్సీ, ఎస్టీ, బీసీ కు ఏకం కావాలన్నారు. చిన్నప్పటి నుండే పోరాట పటిమ



కలిగిన వ్యక్తి అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ అని కొనియాడారు. బహుజన నాయకుడైన అల్లికను గెలిపిస్తే బహుజనులు సమస్యలు తీరుతాయని ఒక్కాణించారు. ఈ వేడుకలో అల్లిక యువసేన అల్లిక నాయకత్వం వర్ధిల్లాలి. బీఎస్పీ జిందాబాద్, ఆర్ఎస్పి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లిక యువసేన నాయకులు రఘు, అనిల్, బీఎస్పీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ను ఏకం చేసిన యాత్ర... భారత్ జోడో యాత్ర..

– టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు



పాలేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): దేశ ప్రజల మధ్య విద్వేషం పోగొట్టడానికి, భారత దేశాన్ని ఏకం చేయడానికి చేపట్టిన యాత్రే భారత్ జోడో యాత్ర అని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్బంగా కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంబురాల్లో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ జెండాతో ర్యాలీగా వెళ్లి ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జ్యోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం అవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. 3800





కిలోమీటర్లు మేర సాగిన భారత్ జోడో యాత్రలో ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం నుంచి పాదయాత్రలో పాల్గొనే అవకాశం రావడం చాలా గర్వకారణం అన్నారు. అదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీనియర్ నాయకులు ఎండీ హఫీజుద్దిన్, మంకిన వాసు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ ఆత్మీయ పలకరింపు





పాలేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): మొన్నటి వరకు చెరో పార్టీలో ఉన్నారు. ఇద్దరు పాలేరు సీటుపై ఎనలేని ఆశలు పెట్టుకున్నవారే వారే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు. గురువారం వారిద్దరి కలయికకు వివాహ వేడుక వేదికైంది. ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ కుమార్తె వివాహ వేడుకలో బాగంగా తుమ్మల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరావు వేరు వేరుగా వేడుకకు హాజరైయ్యారు. ఆ వేడుకలో ఒకరికి ఒకరు ఎదురుపడగ ఇద్దరు నాగేశ్వరరావులు ఆప్యాయంగా పలకరించుకుని, కొంచెం సేపు ముచ్చటించారు. ఈ దృశ్యాన్ని చూసిన అక్కడ ఉన్న వారు ఆశ్చర్యపోతూనే ఆనందంగా వారి కలయికను చూసి ముచ్చటపడ్డారు. ఇటీవల బీఆర్ఎస్ ప్రకటించిన తొలి జాబితాలో సీటు ఆశించి భంగపడిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆ పార్టీ నుండి దాదాపు బయటకి వచ్చినట్టే కనపడుతుంది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నారు అనే సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ నుండి పాలేరు సీటును ఆశిస్తున్న వారిలో ముందు వరుసలో ఉన్న నాయకుడు రాయల నాగేశ్వరరావు. కానీ ఇటీవల జరిగిన పరిమాణాల నేపథ్యంలో తుమ్మల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖాయం అంటున్నారు. తుమ్మల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే, ఈ ఇద్దరి నాగేశ్వరరావుల (తుమ్మల , రాయల) మధ్యనే ప్రధానంగా అభ్యర్థిత్వంపై పోటీ ఉందనున్నట్లు చర్చ సాగుతున్న వేళ వారి ఇరువురి కలయిక ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ పార్టీ నుండి పాలేరు సీటు కోసం రాయల నాగేశ్వరరావు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారనే వినికిడి. ఒకవేళ తుమ్మల కాంగ్రెస్ లో చేరితే రానున్న ఎన్నికల్లో పాలేరు సీటును కాంగ్రెస్ అధిష్టానం ఇద్దరిలో ఎవరికి కేటాయిస్తుంది మరి కొన్ని రోజుల్లో తెలియనుంది. అలాగే ఈ ఇద్దరిలో ఎవరికి సీటు దక్కిన మరొకరు సహకరిస్తారా ..? ఇద్దరు కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారా..? లేదా..? కూడా వేచి చూడాల్సిందే.

# శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి డిమాండ్




హన్మకొండ, సెప్టెంబర్ 07 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు రోజు కూడా పాఠశాలను నిర్వహిస్తున్న హన్మకొండ నక్కలగుట్టలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి డిమాండ్ చేశారు. వీరితో సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవితో కలసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో అబ్దుల్ హై కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు, ఆట స్థలము, ఫైర్ సేఫ్టీ విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్, లేకుండా, రెండవ అంతస్తులు రేకుల షెడ్డులో తరగతిలో నిర్వహించడం, ఐఐటి పేరుతో ఒకే సంవత్సరంలో మూడు సంవత్సరాలకు సంబంధించిన మెటీరియల్ ను కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను యజమాన్యం ఒత్తిడి చేస్తుంది.




ఆన్లైన్ పరీక్షల పేరిట అదనపు ఫీజులు వసూలు చేస్తూ దోచుకుంటు న్నారు. విద్యా సంవత్సరం పూర్తి కాకముందే మొత్తం ఫీజు చెల్లించాలని విద్యార్థులను మానసికంగా వేధిస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారు.

సి బ్యాచ్ పేరిట నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ కి ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేకున్నా, సెంచరీ పాఠశాలలో శ్రీ చైతన్య తరగతుల నిర్వహిస్తూ ప్రభుత్వాన్నిబంధనలకు తూట్లు పెడుతున్న జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యా పేరుతో కార్పొరేట్ హంగులు సృష్టించి అధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఆలేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణుడి గోపిక వేషధారణలో అలంకరించారు. యువకులు ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువకులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో మేర మాటి... మేరా దేశ్



– కార్యక్రమంలో పాల్గొన్న హరి శంకర్ గౌడ్

ఆలేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించిన ఆజాదిక అమృత మహోత్సవంలో భాగంగా మేర మాటి... మేరా దేశ్ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని కొలనుపాక సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణం నుండి మట్టి సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరి శంకర్ గౌడ్, ఆలేరు రూరల్ మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్, మండల ఉపాధ్యక్షులు అంకం రాజు, జిల్లా మహిళా మోర్చా కోశాధికారి కుమ్మరిండ్ల లక్ష్మి, శక్తి కేంద్ర ఇంచార్జ్ తేరాల శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, నాయకులు కుమ్మరిండ్ల రామకృష్ణ, తక్కెళ్ళ నర్సింగరావు, నేరెళ్ల రాజు, ములుగు రాజు, అంకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పలారం బండి ఊరేగింపు

## కార్యక్రమానికి ఆహ్వానం





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల్ మండలం, జాపాల్ గ్రామంలో సెప్టెంబర్ 10 ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు, అలాగే ఇబ్రహీంపట్నం మండల్ పోల్కంపల్లి గ్రామంలో సెప్టెంబర్ 12 మంగళవారం రోజు సాయంత్రం 6 గంటలకు పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మల్రెడ్డి నిరంజన్ రెడ్డి ని యువజన సంఘాల నాయకులు ఆహ్వానించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మల్రెడ్డి నవీన్ రెడ్డి, జాపాల్, పోల్కంపల్లి యూత్ సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం



భువనగిరి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రానికి చెందిన జైనులఉద్దీన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మరియు ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా వారిని భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అతహర్ మాట్లాడుతూ జైనులాఉద్దీన్ తనలో ఉన్న జ్ఞానాన్ని విద్యార్థులకు బోధించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించాలని కోరారు. అదేవిదంగా భవిష్యత్తు లో ఇంకా ఎన్నో ఉత్తమ అవార్డులు గెలుచుకుని ఉపాధ్యాయ వృత్తి కి ఆదర్శం గా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ముస్లిం జేఏసీ నాయకులు మెయిన్, అబిద్ అలీ, సైఫ్, సలాఉద్దీన్, ఇంతియాజ్, కాజమ్, అమీరుద్దీన్, షానూర్ బాబా, రషీద్, యూనుస్, ఫయాజ్, హనీఫ్, వహీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ భారత్ జోడో యాత్ర చరిత్రాత్మకం

- భారత్ జోడోయాత్రను దేశ ప్రజలు ఆశీర్వదించారు
- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది
- పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు





పెబ్బేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్ భారత్ జోడో యాత్ర చరిత్రాత్మకమని పెబ్బేరు మండల కాంగ్రెస్ నేతలు అన్నారు.

ఏఐసీసీ టిపిసిసి ఆదేశానుసారం గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో పెబ్బేరు పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గత సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభించిన భారత్ జోడో యాత్ర, ప్రారంభమై విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించిన తీరును మళ్ళీ ప్రజలకు వివరించడం కోసం మండల కేంద్రాలలో ర్యాలీని నిర్వహించారు. ఈ విజయోత్సర్యాలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ర్యాలీనీ ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అవసరాలను తీర్చడంలో విఫలమయ్యారని, ఎలక్షన్ల ముందర పథకాలను ప్రవేశపెట్టి అవి ఆ పార్టీ నాయకులకే వర్తింపచేయడం సిగ్గుచేటని ఆరోపించారు.

బీసీ, దళిత బందు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎన్నికల ముందు ప్రజలు గుర్తుకొస్తారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా అవసరాలను నిరంతరం పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మండల ప్రధాన కార్యదర్శి మణ్యం, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరేందర్, ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడు, బిసి సెల్ వెంకటరత్న నాయుడు, ఎస్టీ సెల్ రాజు నాయక్, మైనార్టీ నాయకులు ఎండి షకిల్, జాంగిర్, షాబదిన్, ఎస్సీ సెల్ గంధం రాజశేఖర్, జిల్లా నాయకులు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, గంధం సునీల్, వినయ్, బుర్రమోని రాములు, ఎస్సీ సెల్ బాలచందర్, కిసాన్ సెల్ హరిబాబు, జగదీశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, యాదవ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు సాయి తేజ గౌడ్, హేమంత్ రెడ్డి, వినోద్, ఆనంద్ సాగర్, రాంరెడ్డి, ఎన్ఎస్ యూఐ ఉపాధ్యక్షులు శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా రమేష్, శివ, ఈశ్వర్ రెడ్డి, శివ, సహాదేవుడు, ఎల్లస్వామి, అయ్యవారిపల్లి వేణుగోపాల్, నరసింహ్మానాయుడు, ఆశన్న, మాజీ డైరెక్టర్ రాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సర్వేష్, రంగన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కావలి చిన్నోడు, ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు బేరికి లక్ష్మణ్, ఆటో బాలస్వామి, పిట్ట రాముడు,మిద్దె రాజు, గడ్డం శేఖర్, శేషు, రాముడు, నరసింహ్మా గౌడ్, చంటి, గంధం అంజి, పరుషరాముడు, బొట్టు శ్రీను, తిరుపతయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ధరలు నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి.మధుసూదన్ రెడ్డి



యాచారం, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): పెరిగిన ధరలను తగ్గించాలని కేంద్ర పార్టీ పిలుపులో భాగంగా సిపిఎం యాచారం మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సాగర్ రహదారిపై నిరసన కార్యక్రమాని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర సరుకులు,పెట్రోల్, డీజిల్, ధరలు మెడిసిన్ ధరలు, గ్యాస్, వంట నూనె, పప్పు, ఈ ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు విలవిలాడుతున్నారన్నారు. పెరిగిన ధరలను కట్టడి చేయవలసిన ప్రభుత్వం తమకేమీ పట్టినట్లు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. నిత్యం ఇంట్లో వాడుకునే వస్తువుల ధరలు దడ పుట్టిస్తున్నాయన్నారు. పెరిగిన ధరలతో ఏది కొనలేని పరిస్థితి ఏర్పడి ఉపాసం ఉండే పరిస్థితి వస్తుందని అన్నారు. రోజంతా కష్టపడి పనిచేసిన డబ్బులు కూరగాయలకు నిత్యవసర సరుకులుకే సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పెరిగిన ధరలు అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కాబట్టి ఈ పెరిగిన ధరలు తగ్గించాలని దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాలు స్పందించి సామాన్య ప్రజలకు ధరల భారం పడకుండా వెంటనే పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజలందరిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య చందు నాయక్, మండల కమిటీ సభ్యులు నానక్ నగర్ సర్పంచ్, దంతుక పెద్దయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ కావలి జగన్, ఎంజే వినోద్ కుమార్, తావు నాయక్, అమీర్పేట్ మల్లేష్, శ్రీమన్నారాయణ, నాయకులు, భూషణ్, బర్ల మల్లేష్, ఆంజనేయులు, విప్లవ్ కుమార్, కృష్ణ, రాము, కృష్ణ, పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్

- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా
- తీజ్ ఉత్సవాలలో పాల్గొని గిరిజనులతో కలిసి తస్లీమా నృత్యం





గోవిందరావుపేట, సెప్టెంబర్ 07 (తీన్మార్ న్యూస్): గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ ఉత్సవం ప్రతీకగా నిలుస్తుందని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం బాలాజీ నగర్ గ్రామంలో తీజ్ ఉత్సవాలలో తస్లీమా పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయ పద్ధతిలో మొలకెత్తిన నారు తలపైన పెట్టుకొని వారితో కలిసి నృత్యం చేశారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ గిరిజనులు నియమ, నిష్ఠలతో ఉండి ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ తీజ్ ఉత్సవాలు వారి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని తస్లీమా అన్నారు,

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దారవత్ గాంగు పూర్ణ, పడియా రాజు, ధారవత్ ఉష, భూక్యా మీటు, సారయ్య, బాలు నాయక్, స్వామి నాయక్, చంద్ర కాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.


# పలు కార్యక్రమాలకు హాజరైన చరణ్ రెడ్డి





పాలేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ యువ నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డి గురువారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా రూరల్ మండలంలో మారెమ్మ గుడి దగ్గర జరిగిన వివాహ వేడుకకు హాజరై రామారావు - నిరోష నూతన దంపతులను ఆశీర్వదించారు. కూసుమంచి మండలంలో యాసా వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం చిన్న కర్మకు వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాం రెడ్డి, యసా సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, జనిమియా, దాసరి వెంకన్న, బొడ వెంకన్న, బెల్లంకొండ కిరణ్, వెంకట్ నారాయణ, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి లో పర్యటించిన తుమ్మల





పాలేరు, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరు గ్రామానికి చెందిన గోపే లక్ష్మీనారాయణ - ఉమా ల వివాహ కార్యక్రమం నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెరికాసింగారం గ్రామానికి చెందిన జూకూరి గురునాథం - వనజా ల కూతురు దివ్య ప్రతానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే దోనేపల్లి మల్సూర్ - నాగమణి ల ప్రథమ కుమారుడు వినోద్ కుమార్ - నాగ భవాని ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాదు రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వాడిత్య సెట్ రామ్, గుండా దామోదర రెడ్డి, బారి వీరభద్రం, అర్వపల్లి మల్లికార్జున్, ముద్దిరెడ్డి కేశవరెడ్డి, అర్వపల్లి జనర్ధన్ గౌడ్, బానోత్ సీతారాములు, రవి, సతీష్, వెంకన్న, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర

- సంవత్సరం పూర్తి చేసుకున్న యాత్ర
- అంబేద్కర్ చౌరస్తా నుండి నోముల రాహుల్ రాజీవ్ గాంధీ విగ్రహం వరకు సాగిన ర్యాలీ



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలోని రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర 2022 లో కార్యక్రమాన్ని చేపట్టి సంవత్సరమైనందున రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ చల్లా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోజు ఈ చంద్రశేఖర్ గౌడ్ మామ ఇబ్రహీంపట్నం లో అంబేద్కర్ కి పూలమాలలు సమర్పించి అనంతరం మంచాల మండలం నోముల లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలో సమర్పించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఈ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మల్రెడ్డి రంగారెడ్డి కి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరికీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలందరికీ పిలుపునివ్వగానే వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇబ్రహీంపట్నంలో రాబోయే జనరల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా ఎవరు కూడా నిరాష చంద వద్దని రాబోయే కాలంలో మళ్ళీ మంచి రోజులేనని వంట గ్యాస్ 500 కే ఇవ్వడం జరుగుతుందని, నిరుద్యోగ భృతి, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రేషన్ షాపులలో అన్ని రకాల వస్తువులు, పథకాలు కూడా అదే విధంగా కొనసాగుతాయని తెలియజేశారు.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లెడ్డి రంగారెడ్డి,మహిపాల్ జడ్పిటిసి దాసు గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చిలుక మధు, అబ్దుల్లాపూర్మెట్ టీపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ వేదురే యోగేందర్ రెడ్డి, మంచాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వింజమూర్ రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుణమోని జయమ్మ, మాజీ సర్పంచ్ నోముల ముత్తమయ్య, నాయని సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ అమృత సాగర్, ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, మంకల్ దాస్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వొంగాలా బుగ్గ రాములు, నరేందర్ రెడ్డి, ఎంపిటిసి కోరమ్ అధ్యక్షులు మంచాల మండల కో ఆప్షన్ నెంబర్ వాజిద్ భాయ్, తమ్మల కృష్ణ, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ ముత్యాల శ్రీహరి, మడుపు స్వామి, బాలు, చర్ల పటేల్, తిప్పాయగూడ ఐలయ్య, తధితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జోడో యాత్ర

- పాల్గొన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 07 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేసినటువంటి హాత్ సే హాత్ భారత్ జోడో పాద యాత్ర చేసి నేటికి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాలనుసారం గురువారం రోజు తుర్కయంజాల్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్ జీవనరామ్ విగ్రహాలకు పూలమాల వేసి, కేక్ కట్ చేసి ర్యాలీ నిర్వహించారు.

తదుపరి రోజువారీ కూలీలకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ దేశానికి ద్వేషం కాదు కావాల్సింది ప్రేమ అంటూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా పాదయాత్ర చేపట్టి చరిత్ర సృష్టించారు ఏఐసీసీ మాజీడాక్టర్, వాయనాడు ఎంపీ రాహుల్ గాంధీ అని అన్నారు. సరిగ్గా ఇదే రోజు గత ఏడాది 2022 సెప్టెంబర్ 7న రాహుల్ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టి 145 రోజులు,12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు,4081 కిలోమీటర్లు ఈ రోజుతో ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది అన్నారు. ఒక రకంగా భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ ఒక్కసారిగా దేశంలో లైమ్ లైట్ గా మారి పోయారు అని,మొత్తంగా రాహుల్ గాంధీ నేషనల్ లీడర్ గా తనను తాను ప్రూవ్ చేసుకున్నారన్నారు. ఈయొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు కొంతం వెంకట్ రెడ్డి, మేతరి దర్శన్, ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కో -ఆప్షన్ కూతుబ్ అల్లి, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్, సామ భీం రెడ్డి, ఎల్మెటి దన్ పాల్ రెడ్డి, రేవల్లి యాదగిరి, గుడ్ల అర్జున్, కొత్తకుర్మ కుమార్, గుండ శ్రీశైలం, గుండ లింగయ్య, ఎల్మెటి వెంకట్ రెడ్డి, పనాల మధుసూదన్ రెడ్డి, ఎల్మెటి మహిపాల్ రెడ్డి, గుడ్ల తిరుమల్లేష్, భాస్కర్ రావు, మంకాల రాజేందర్, వస్పరి రమేష్, హనుమంతు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తండాలు అభివృద్ధి చెందాలంటే బహుజన రాజ్యం రావాలి

- రామావత్ రమేష్ నాయక్



దేవరకొండ, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): పల్లె పల్లెకు బిఎస్పి ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి కార్యక్రమంలో భాగంగా పెద్దఅడిశర్లపల్లి మండల అధ్యక్షులు ధర్మపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ తండ, మునవాత్ తండలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల బతుకులు చాలా దయనీయంగా ఉన్నాయని తండాలలో నివసించే వారికి చాలామందికి ఇల్లు లేక అవస్థలు పడుతున్నారు.

కేసీఆర్ డబల్ బెడ్ రూములు కట్టిస్తానని చెప్పి ప్రజలను మోసం చేసి నేటి వరకు ఒక్కటి కూడా రాష్ట్రంలో డబల్ బెడ్ రూమ్ లు కట్టని పరిస్థితి తండాల్లో కనిపిస్తా ఉన్నది

అట్లనే వృద్యాప పించన్ ఇస్తున్నాము ప్రభువాలు పలుకుతున్న కేసీఆర్ తండాల్లో చాలామందికి పింఛన్ రావట్లేదు మాకు రేషన్ కార్డు లేదు భూమి లేదు మరి మేము ఎట్లా బతకాలని

ప్రజలు వాపోతున్నారు. కౌవులు రైతులు కర్షకులు కూలీల పరిస్థితులు దయనీయంగా దారుణంగా ఉంది వందల ఎకరాలు ఉన్న వారికే రైతుబంధు వస్తుంది మరి కౌవ్లు రైతులు ఏ పాపం చేశారు అని నిలదీశారు. ఈ రాక్షస పాలన పోయి బహుజన పాలన రావాలని అందుకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి నేడు మనకోసం వచ్చారు మనమందరము కూడా డాక్టర్ ప్రవీణ్ కుమార్ వెంట నిలబడి బహుజన రాజ్యం సాధించుకుంటే మన కష్టాలన్నీ తీరుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాలునాయాక్, అర్జున్ ఆర్జున్ నాయక్, స్వామి నాయక్, సోమ్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోటి ఎకరాల సాగునీటి స్వప్నం

- దేశం గర్వించే ప్రజా సంక్షేమ పథకాలు
- మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం
- బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని కండువా కప్పుకున్న బిజెపి, కాంగ్రెస్, వివిధ పార్టీ నాయకులు
- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీ లోకి చేరికలు
- ప్రజల సుభిక్షమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్ఎస్ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులు
- ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ బీజేపీ
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం
- ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): తెలంగాణలో కోటి ఎకరాలకు సాగు నీళ్లు అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రాజెక్టులను కాంగ్రెస్ బిజెపి నాయకులు అడ్డుకున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ గొప్ప పాలన సాగిస్తున్నరని, దేశం గర్వించే ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ సిఎం కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న వారు 200 మంది బిజెపి, కాంగ్రెస్, టీడిపి సీనియర్ నాయకులు మాసన్న, మదనాపురం బిజెపి మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తీర్మాలయాపల్లి, మదనాపురం, గోవిందా హాలీ, కొత్తపల్లి, ఆజ్జకొల్లు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ గూటికి చేరారు. బిజెపి, కాంగ్రెస్, టిడిపి పార్టీని వీడి బీఆర్ఎస్ లోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రాజెక్టులపై కేసులు వేయడం కాంగ్రెస్ బిజెపి సంస్కారానికి నిదర్శనమన్నారు. టిఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కలిసి కట్టుగా పనిచేద్దాంమని అన్నారు. జరిగిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను దేశంలో అమలు చేసేందుకు బీఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పాలనను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయి.

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేసి ప్రజలకు చైతన్యం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కోరారు. బీఆర్ఎస్‌కి అండగా కార్యకర్తలు, ప్రజలు ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కూడా గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత పాలకుల పాలనలో అన్ని రంగాలు, ప్రజలు నష్టపోయారన్నారు. విద్యుత్, తాగునీరు, సాగునీరు అందక ప్రజలు అష్టకష్టాలు పడ్డారన్నారు. సీఎం కేసీఆర్ ఉన్నత ఆలోచనలతో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. మాంసం దిగుమతి నుంచి ఎగుమతి చేసే స్థాయికి రాష్ట్రం ఎదుగుతోందని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో పొట్టేలు మాంసానికి భారీ డిమాండ్ ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గొర్రెలు పెంచితే కాపర్లు ఆర్థికంగా సుసంపన్నులవుతారన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమన్నారు. అందులో భాగమే కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహం కల్పిస్తోందన్నారు. ఇది తెలియక గొర్రెలు, బర్రెలంటూ ప్రతిపక్షాలు వక్రభాష్యం చెబుతున్నాయన్నారు. కులవృత్తులు చేసుకుంటామని ముందుకు వచ్చే వారికి చేయూతనివ్వడం ధర్మమన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు గొర్రెలు పంపిణీ చేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతన్నల కోసం రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల కరెంటు, సాగునీటి ప్రాజెక్టులు ద్వార సాగు నీరు అందించి రైతన్నకు వెన్నుదన్నుగా ఉందన్నారు. గతంలో మహిళలు త్రాగునీరు కోసం బిందెలతో బోరింగ్ వద్ద క్యూలు కట్టేవారని, త్రాగునీరు కోసం ధర్నాలు చేపట్టిన పరిస్థితులుండేవని, కేసీఆర్ అధికారంలో వచ్చాక ఆ పరిస్థితి మారిపోయిందన్నారు. ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు ఎక్కడ కూడా ఆపకుండా ఎన్ని ఇబ్బందులు తలెత్తినప్పటికీ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తుంద న్నారు. ఇతర ఖర్చులు కొన్ని ప్రభుత్వం తగ్గించుకున్నప్పటికీ పేదల సంక్షేమంలో మాత్రం ఎప్పుడు వెనుకాడలేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ వామన్ గౌడు, ఎంపీపీ పద్మావతి వెంకట్ నారాయణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, మదనపురం సర్పంచ్ రామ్ నారాయణ, జిల్లా రైతుబంధు అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు టిసి నాగన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు మరియు పార్టీకి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర ఏడాది సందర్భంగా స్ఫూర్తి ర్యాలీ

- పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి






ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర చరిత్రలో లిఖించిన రోజు అని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. భావి భారత ప్రధాని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఎడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారత్ జోడో స్ఫూర్తిగా నిర్వహిస్తూ మంచాల మండలం, నోముల గ్రామంలోని మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టారు. ఇట్టి పాదయాత్రలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ భారతదేశ పేద ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదాని అంబానీలకు దోచిపెడుతూ పబ్బం కడుపుకుంటున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని చెప్పారు.

b కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు పెంచుతూ నోట్ల రద్దును చేస్తూ మతం పేరుతో దేశాన్ని విభజిస్తూ విద్వేష పాలన కొనసాగిస్తుందని తెలియజేశారు. కేంద్రంలో ఉన్న బిజెపికి తోక పార్టీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి బంధుప్రీతికి భూకబ్జాలకు పేపర్ లీకేజ్ లకు కేరాఫ్ గా మారి ప్రజల సంపదను దోచుకు తింటుందని ఆరోపించారు. బిజెపికి గుత్తేదారుగా ఉన్న కల్వకుంట్ల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ పోలిమేరల నుండి తరిమి కొట్టడం ఖాయమని తెలియజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కబ్జాల పేరుతో అధికార పార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్రంలో కేంద్రంలో మన నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని పేద ప్రజల కోసం అట్టి జెండా అండగా ఉంటుందని తెలియజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్యాక్రాంతం అవుతున్న భూములను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు అందజేస్తామని తెలియజేశారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ఇప్పటికే నియోజక వర్గంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర పేరుతో ప్రతి గ్రామంలో పేద ప్రజల కష్టాలను తెలుసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ లను ప్రతి పేదవాడికి అందజేసే విధంగా త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రజలను సమయత్తం చేస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

- పాల్గొన్న పలువురు నాయకులు







రాజాపేట, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, నరసాపురం గ్రామ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి వివాహం మమతతో భువనగిరి సాయి కన్వెన్షన్ లో సోమవారం జరిగింది. అదేవిధంగా రాజాపేట మండల బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ ఎర్ర గోగుల రాజు సహోదరి శ్రీలేఖ వివాహం మహేందర్ తో చిల్మిడి ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ వివాహానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, కొత్తజాల సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్, గుంటి మధుసూదన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్, గొడుగు రాజు, కటికం స్వామి, నక్కిర్తి కనకరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, ఎంపీటీసీలు రాపోలు కవితా తిరుపతిరెడ్డి, సుమలత లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సట్టు తిరుమలేష్, జల్లా బిక్షపతి, కాకల ఉపేందర్, సర్పంచ్ లు గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, జూకటి బాలస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోగుల జస్వంత్, కరాటే బాలు, ఠాకూర్ ప్రమోద్ సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరల నాగరాజు, మోత్కుపల్లి నవీన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గంధ మల్ల సురేష్, మోత్కుపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుద్ర పురుగులాగా అరుదుగా కనిపించేదే నాయకుల బిజెపి తీరు

- సీఎం కేసీఆర్ పాలనను విమర్శించే స్థాయి భూక్య జవహర్లాలకు లేదు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి



వెంకటాపూర్, సెప్టెంబర్ 07 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ అరుదుగా కనిపించే ఆరుద్ర పురుగుల్లాగా ఎన్నికలప్పుడే కనిపించే బిజెపి నాయకులు తీరు గురువింద గింజ నలుపెరుగదన్న రీతిలో ఉందని మండిపడ్డారు. బుధవారం రోజున మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి సంక్షేమం విద్య ఉపాధి మౌలిక వసతులు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే అమలవుతున్నాయని అన్నారు. అడ్డమైన కొర్రీలతో అన్నదాతను మోసం చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ లో రైతులకు కోత తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం దొంగ దెబ్బ తీసింది అడ్డమైన కొర్రీలతో అన్నదాతను మోసం చేస్తున్నది ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు లో అరువుల సంఖ్య పెంచుతూ అక్కున చేర్చుకుంటే మోడీ సర్కార్ మాత్రం పీఎం కిసాన్ లో ఉన్న రైతులను తొలగిస్తూ వారి పుట్టగొడుతున్నదని పీఎం కిసాన్ నుంచి తెలంగాణ రైతులను భారీ సంఖ్యలో తొలగించింది. గత కొన్ని విడతలుగా ఇదే తంత్రి కొనసాగిస్తుంది విడత విడతకు అర్హులైన రైతుల సంఖ్యను తగ్గిస్తూ వస్తున్నది దీంతో పిఎం కిసాన్ సాయం ఎవరికి అందుతున్నదో ఎవరికి అందడం లేదో తెలియడం లేదని అన్నారు. దేశమంతా చీకట్లు తెలంగాణ ఇరుమిట్లు 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ప్రజలకు ఇప్పటికీ కరెంట్ కష్టాలు తప్పట్లేదు వేసవిలోనే కాదు వానాకాలంలోనూ పవర్ కట్లతో మెజార్టీ రాష్ట్రాల ప్రజలు విలవిలలాడుతున్నారు. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలు చీకట్లను తరిమిన తెలంగాణ కరెంట్ వేతలకు బై బై 24 గంటల కరెంట్ నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నది దేశంలోనే ఒక తెలంగాణ రాష్ట్రం మాత్రమే మరోవైపు తెలంగాణ గడ్డ సీఎం కేసీఆర్ ఉక్కు సంకల్పంతో కరెంటు కోతలు లేని రాష్ట్రంగా నే కాదు మిగులు విద్యుత్ తలసరి కరెంట్ వినియోగం ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా రికార్డులు సృష్టిస్తున్నదని కొనియాడారు సాగునీటి రంగంలో మిషన్ కాకతీయ ద్వారా దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టింది నీళ్లు నిధులు నియామకాలు కోసమని రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు బీసీ బందు షాదీ ముబారక్ మైనార్టీ బందు కల్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్టు 24 గంటల కరెంట్ మిషన్ భగీరథ మిషన్ కాకతీయ ఆసరా పెన్షన్ ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సత్యసామను చేస్తున్నారని అన్నారు. ఇంకొకసారి కెసిఆర్ పాలనను తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శిస్తే రాబోయే రోజులు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఇటువంటి చౌకబారు విమర్శలు మానుకోవాలన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఒక ప్రకటనలో బి ఆర్ ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి కోరారు.


## భారత్ జూడో యాత్ర నిర్వహించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్.




దేవరకొండ, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): ఏఐసీసీ మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ప్రారంభించి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంలో ఏఐసీసీ, మరియు టిపిసిసి, డీసీసీ పార్టీ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే & మాజీ జడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని ఐబి బంగ్లా నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, పార్టీలు రెండు కలిసి భారత దేశ ప్రజలను తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయి కాబట్టి రాహుల్ గాంధీ దేశాన్ని మొత్తం ఏకం చేయాలని నినాదంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి భారతదేశ ప్రజలకు నేను అండగా ఉన్నానని నినాదంతో చేసిన భారత్ జూడో యాత్ర నేటితో సంవత్సరమైన సందర్భంగా ఇవాళ దేవరకొండ పట్టణంలో హాత్ సే హాత్ జోడో నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది తప్పకుండా హరిజనులకు గిరిజనులకు ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ, వర్గాలకు అన్నిటికి కాంగ్రెస్ పార్టీ తోడుంటుంది దేవరకొండ ప్రాంతంలో మీ అందరికీ బాలు నాయక్ అండగా ఉంటానని మాటిస్తూ కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించండి దేవరకొండలో ఖిల్లా గుట్టమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి అందరూ కంకణ బద్దులై పనిచేయాలని అన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ, డీసీసీ, కార్య నిర్వాహక సభ్యులు అన్ని మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు అన్ని గ్రామాల, ప్రతి తండా, మండలాల నాయకులు పాల్గొన్నారు.

## చైనా జలఖడ్గానికి భారత్ కట్టడాలు



దిల్లీ: ఇరు దేశాల సరిహద్దులో అరుణాచల్ ప్రదేశ్ వద్ద చైనా భారీ ప్రాజెక్టు నిర్మించనుందనే సమాచారంతో భారత్ అప్రమత్తమైంది. పై నుంచి ఉన్నపళంగా వచ్చే వరదను అడ్డుకోడానికి ఓ ప్రాజెక్టు నిర్మాణం ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. బ్రహ్మపుత్ర నదీజలాలను ఆయుధంగా వాడుకొని అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లపై ఎక్కుపెట్టేలా చైనా పన్నిన వ్యూహానికి ఇది భారత్ విరుగుడుగా చెప్పవచ్చు.

ఇప్పటికే భారత ఈశాన్య ప్రాంతంలోకి టిబెట్ తదితర ప్రాంతాల నుంచి ప్రవహించే నదులపై బీజింగ్ ఆనకట్టలు కట్టింది. దీంతో కీలక సమయాల్లో వీటి నుంచి హఠాత్తుగా నీటిని విడుదల చేస్తే దిగువ ప్రాంతాలకు వరద ముప్పు తప్పదు. వీటికి తోడు తాజాగా అరుణాచల్ ప్రదేశ్‌కు అత్యంత సమీపంలోని 'మెడాగ్' వద్ద దాదాపు 60,000 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న భారీ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రణాళికలు మొదలుపెట్టింది. దీంతో భారత్ అప్రమత్తమై రానున్న ముప్పును ఎదుర్కోడానికి సిద్ధమైంది. ఈ మేరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎగువ సియాంగ్ జిల్లాలో భారీ హైడ్రోపవర్ ప్రాజెక్టును నిర్మించాలనే ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. 11 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసేలా దీనిని తీర్చిదిద్దనున్నారు. ఇది మన దేశంలో ఇప్పటికే ఉన్న అతిపెద్ద హైడ్రో ప్రాజెక్టు కంటే అయిదు రెట్లు పెద్దది. దీని 'ప్రీ ఫీజబిలిటీ' నివేదికను ఇప్పటికే నేషనల్ హైడ్రోపవర్ కార్పొరేషన్ సిద్ధం చేసింది.

## రాష్ట్ర టాక్స్ ప్రాక్టీషనర్స్ జాయింట్ సెక్రటరీగా గార్లపాటి నాగరాజు



భువనగిరి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణానికి చెందిన గార్లపాటి నాగరాజు

తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్టు టిటిపిఏ అధ్యక్షులు కే.నర్సింగ రావు అబిడ్స్ హైదరాబాద్ లోని తమ అసోసియేషన్ కార్యాలయం లో పత్రిక ముఖంగా తెలియపరిచారు. వీరిఎన్నిక పై భువనగిరి కి చెందిన వృత్తి, వ్యాపార మరియు వాణిద్య వర్గాలు హర్షం వ్యక్తం చేశారు.

# పెద్దేముల్ ను సబ్ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**– మంత్రి పి.మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పి రోహిత్ రెడ్డి లను కోరిన టిపిసిసి మైనారిటీ రాష్ట్ర కన్వీనర్**





పెద్దేముల్, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): పెద్దేముల్ మండల కేంద్రంలో పలు శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేసి మండల అభివృద్ధికి కృషీ చేయాలనీ మంత్రి మహేందర్ రెడ్డికి అలగే తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించి కొరారు. ఈ సంధ్భంగా వారు ముడు అంశాలతో కూడిన లేఖను ఇద్దరికీ సమర్పించి విషయాన్ని వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దేముల్ కు మంజూరైయిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్మించాలనీ, అలాగే పెద్దేముల్ లో పిఆర్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ కోరారు. మన్నెగూడ – వికారాబాద్ – తాండూర్ పెద్దేముల్, జాతీయ రహదారినీ పెద్దేముల్ మండల కేంద్రం మీదగా ప్రపోజల్ చేయంలని కోరారు. జహీరాబాద్–బీదర్ జాతీయ రహదారి మన్నెగూడ తాండూర్ బీదర్ జాతీయ రహదారి పెద్దేముల్ మండల కేంద్రం మీదగా రహదారి నిర్మించడం వలన ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందనీ, రవాణా వ్యవస్థ బాగుంటుంది. నాగులపల్లి ఘాట్ సెక్షన్ తక్కువగా ఉండడం వల్ల తాండూర్ జహీరాబాద్ వెళ్లే భారీ వాహనాలు ఈ రోడ్డుపై సులువుగా రాకపోకలు జరుగుతాయన్నారు. ట్రాఫిక్ రద్దీగా ఉంటుంది కాబట్టి పెద్దేముల్ మండల కేంద్రం మీదగా రోడ్డు సౌకర్యం కల్పించలని కోరారు. అలాగే పెద్దముల్ మండల కేంద్రంకు మంజూరైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్మించాలనీ అలాగే తాండూర్ కు మంజూరైన పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలనీ విన్నవించారు. గతంలో పెద్దేముల్ మండలం నుంచి కోటపల్లి, బంటారం మండలాలు ఏర్పాటు చేశారు. కావున పెద్దేముల్, కోటిపల్లి, బంటారం, మండలంలోతో కలిపి పెద్దేముల్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మంత్రీ మహేందర్ రెడ్డికీ తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి వినతిపత్రం ద్వారా ఎండి.రియాజ్, రాష్ట్ర కన్వీనర్ టిపిసిసి. మైనారిటీ డిపార్ట్మెంట్, ఎన్ఎస్యుఐ జిల్లా నాయకుడు మినజ్, తదితరులు వారి నివాసాల్లో కలిసి వినతి పత్రం అందజేశారు.

# నేడు మాజీ మంత్రి ఎం.మణిక్ రావు మహారాజ్ 7వ వర్ధంతి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్):జిల్లాలోని తాండూర్ లో నేడు ఉదయం 11:30 నిం?? కు మాజీ మంత్రి ఎం.మణిక్ రావు మహారాజ్ 7వ వర్ధంతిని పురస్కరించుకుని మహారాజుల కుటుంబం ఆధ్వర్యంలో డిసిఎంఎస్ కాంప్లెక్స్ ఎదురుగా యం.మణిక్ రావు మహారాజ్ విగ్రహానికి పూల మాలలతో నివాళు లు అర్పించడం జరుగుతుందని, తాండూర్ పట్టణంలో గల తులసి గార్డెన్స్ 12 గంటలకు మాజీ మంత్రి శ్రీ మాణిక్ రావు మహారాజ్ చిత్ర పటానికి పులా మాల వేసి నివాళులర్పించడం జరుగుతుందని, ఆత్మీయులు ఈ రెండు కార్యక్రమంలో పాల్గొనాలని మనవి,అనంతరం భోజన కార్యక్రమం కలదు.

కావున యం.మాణిక్ రావు మహారాజ్ అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, బంధువులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు అందరికి మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి యం.రమేష్, యం.నారాయణ రావు, యం.సురేష్, యెస్ వెంకటేష్, యం.నరేష్, యం.రాకేష్, యం.రోహిత్ మరియు,మహారాజుల కుటుంబసభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జర్నలిస్ట్ లు రాసిన వార్తలతో ప్రభుత్వాలే కూలిపోయాయి

- ప్రజాస్వామ్యంలో ప్రజాశక్తే అంతిమశక్తి
- జర్నలిస్ట్ జీవితం ఉన్నతమైనది
- అందరికీ ఆదర్శంగా పనితీరు ఉండాలి






వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో మంత్రి నిరంజన్ రెడ్డి ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రముఖ రాజకీయ నేతలు బాల్ థాకరే, ఎల్ కె అద్వానీలు జర్నలిస్ట్ లే, జర్నలిస్ట్ లు రాసిన వార్తలతో ప్రభుత్వాలే కూలిపోయాయి. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజల దృక్పథం మారిపోయింది. తెలంగాణ ఏర్పాటును ఒకటి రెండు మినహా మీడియా అంతా వ్యతిరేకించింది. కానీ తెలంగాణ ఏర్పాటును అడ్డుకోలేక పోయాయి. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్లస్థలాలు, త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి ఇంటి స్థలాల పత్రాలు అందజేస్తాం. స్వంత ఇల్లు ప్రతి ఒక్కరి జీవిత కల ఇంటి స్థలాలతో పాటు జర్నలిస్ట్ లకు భవిష్యత్ లో గృహలక్ష్మి పథకం కూడా వర్తింపజేస్తాం. నా పరిధిలో పరిష్కారం అయ్యే జర్నలిస్టుల సమస్యలు అన్నీ పరిష్కరిస్తాను. దానికి మించిన సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. ప్రజల కోసం పనిచేయడం నా విధి, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం. ఈ నెల 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెట్ రన్ కార్యక్రమానికి మీడియా మిత్రులు హాజరుకావాలి.

వనపర్తి బండారునగర్ లో నిర్వహించిన జర్నలిస్ట్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన మార్కెట్ ఛైర్మన్ పలుస రమేష్ గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి రీజినల్ ట్రాన్స్ పోర్ట్ సభ్యులు ఆవుల రమేష్ తదితరులు,

అంతకుముందు వనపర్తి జిల్లా వెల్డింగ్ అసోసియేషన్ తరపు నుండి వనపర్తి మంత్రి కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరిన 100 మంది కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన, వాల్మీకి సంఘం అధ్యక్షులు నాగరాజు,

ఉపాధ్యక్షులు బుచ్చన్న, కార్యదర్శి వెంకటయ్య, రజిత్, కుర్మయ్య కృష్ణయ్య, సూర్య నారాయణ, నగేష్, ఖాజా, రాజు, ఉత్తన్న, సురేష్, ఆంజనేయులు, కృష్ణయ్య, చిన్న ఆంజనేయులు గౌడ్, శరత్, రాములు, బల్ రెడ్డి శంకర్ తదితరులు కండువాలు కప్పి పార్టీలోకి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, బోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాంద్యం తప్పదు.. కానీ, త్వరగా బయటపడొచ్చు: గీతా గోపినాథ్



దావోస్: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం భయాలు నెలకొన్న వేళ అంతర్జాతీయ ద్రవ్య నిధి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయేది మరింత గడ్డుకాలమని, కఠిన పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కానీ, ఈ పరిస్థితుల నుంచి త్వరగా బయటపడొచ్చనే సంకేతాలు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పాల్గొంటున్న ఆమె.. ట్విటర్‌లో ఓ వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, కొవిడ్ మహమ్మారి వ్యాప్తి భయాల కారణంగా ద్రవ్యోల్బణంలోని హెచ్చుతగ్గులతో ఈ ఏడాది పరిస్థితులు కఠినతరంగా ఉంటాయని అన్నారు. అయితే, కొన్ని దేశాల్లోని బలమైన కార్మికవ్యవస్థ, ప్రపంచంలోని కొన్నిప్రాంతాల్లో ఉన్న వినియోగపరమైన డిమాండ్ కారణంగా ఈ మాంద్యం నుంచి వేగంగా బయటపడొచ్చనే సంకేతాలు ఉన్నట్లు తెలిపారు. "ప్రస్తుతం మేం దావోస్‌లో ఉన్నాం. 2023లో ఆర్థికపరిస్థితిని ఐఎంఎఫ్ ఎలా చూస్తుందని ఒక్కమాటలో చెప్పమంటే.. ఈ ఏడాది మరింత కఠినంగా ఉండబోతుంది. అదే సమయంలో ఈ పరిస్థితి నుంచి వేగంగా బయటపడొచ్చనే సంకేతాలు ఉన్నాయి. గత కొద్ది నెలలుగా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, రష్యా–ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ప్రపంచంలోని పలు దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇవి, ఈ ఏడాది ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అమెరికా, యూరప్ సహా వివిధ దేశాల్లోని బలమైన కార్మిక వ్యవస్థ, వినియోగపరమైన డిమాండ్ ఆర్థిక మాంద్యం నుంచి త్వరగా బయటపడేందుకు దోహపడతాయని భావిస్తున్నాం. ఈ ఏడాది చివరి నాటికి ప్రపంచాభివృద్ధి అట్టడగు స్థాయికి దిగజారుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తోంది. కానీ, ఈ పరిస్థితి ఎక్కువ కాలం ఉండకపోవచ్చు. 2023 ద్వితీయ భాగం నుంచి 2024 నాటికి మెరుగుపడుతుందని మేము ఆశిస్తున్నాం" అని గీతా గోపినాథ్ చెప్పారు. కొద్దిరోజుల క్రితం ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలినా జార్జివా మాట్లాడుతూ ఈ ఏడాది మూడో వంతు ప్రపంచం మాంద్యంలోకి జారుకోనుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గీతా గోపీనాథ్ వ్యాఖ్యలు మాంద్యం రాబోతుందనే వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు జనవరి 20 వరకు జరుగుతుంది. ఇందులో వివిధ దేశాలకు చెందిన నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థికరంగ నిపుణులు పాల్గొంటారు.

## కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేడి పరిపాలనలో

# ప్రజలు మోసపోతున్నారు

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కాంగ్రెస్ ద్రోహి
- కమిషన్ల ద్వారా దళిత బంధు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు
- రానున్న ఎన్నికల్లో డబుల్ ఆర్ ఆర్ అధికార పాలన
- సంక్షేమ పథకాల ఆశతో ప్రజలను మోసం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం 2 లక్షల రుణమాఫీ
- ఎన్నికల ముందు పథకాలు అమలు చేయడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ పార్టీ హయంలోనే నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు
- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ
- భారత్ జోడోయాత్ర మొదటి వార్షికోత్సవం
- పార్టీ నేతలు పాదయాత్రతో ర్యాలీ
- పాల్గొన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జడ్పీటిసి ధారా సింగ్





పెద్దేముల్, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేడి పరిపాలనలో ప్రజలు మోసపోతున్నారని, భరత్ జోడోయాత్రలో అవినీతి రాజ్యమేలుతున్న ప్రభుత్వంలో అణగారిన ప్రజల పక్షాన నిలబడి నేనున్నానంటూ, ప్రజల పక్షాన నయవంచక పాలనకు బుద్ధి చెప్పడానికి భారత్ జోడో యాత్ర ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జడ్పీటిసి ధారాసింగ్ అన్నారు. గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడోయాత్ర మొదటి వార్షికోత్సవం పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో శివాజీ నగర్ నుండి, అంబేద్కర్ విగ్రహం వరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జడ్పీటిసి ధారా సింగ్, తట్టేపల్లి ఎంపీటీసీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కో ఆప్షన్ నెంబర్ గాజీపూర్ నసిరుద్దీన్, మాజీ ఎంపిటిసి సుందర్ రాజ్, మాజీ సర్పంచులు బుద్ధారం వెంకటయ్య, ఇందూరు చంద్రశేఖర్, బండమీదిపల్లి మల్లప్ప, ఎన్ఎస్యుఐ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాము నాయక్, మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మైపూస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత న్యాయవాది ఎల్లారెడ్డి పాదయాత్రతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్రోయని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు పథకాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్క దళితుని దగ్గర ఒకటి, రెండు లక్షలు కమిషన్లుగా తీసుకొని దళిత బంధు పథకంలో పేర్లు నమోదు చేసి ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డబుల్ ఆర్ఆర్ అధికారపాలన కొనసాగుతుందని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల ఆశతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ఎన్నికల ముందు పథకాలు అమలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రుణమాఫీ పై మొదటి సంతకం చేస్తారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో, తాండూర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఇందుర్ బందప్ప, డివై.నర్సింలు, టెంట్ హౌస్ షబ్బీర్, పెంటప్ప, మల్లప్ప, గోపాల్, ఆనంద్ చారి, అంజి, నర్సింలు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం

# ఎవరి లబ్ధి కోసం...?

- మంత్రిపై వ్యతిరేక వార్తలు రాయమని ప్రమాణం చేయడానికా..?
- డబల్ బెడ్ రూమ్ ఎరవేసి ప్రజలకు దూరం చేసేందుకా..?
- తప్పుడు కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడేందుకా..?
- కొందరి దందాలకు అడ్డు రాకుండా ఉండేందుకా...?
- రాజకీయ లబ్ధి పొందేందుకా...?
- గత 9 ఏళ్లుగా జర్నలిస్టులకు ఏమి న్యాయం జరిగింది...?
- వివరించగలిగే సత్తా ఎవరికి ఉంది..?
- కేవలం హేళన చేసి పబ్బం గడుపుకునేందుకా...?
- ఈ ఆత్మీయ సమ్మేళనం ఎందుకోసం.... నాజా ప్రశ్న..?



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేవలం ఒకే నియోజకవర్గంతో పక్క జిల్లాలోని మరో ఏడు మండలాల కలయికతో ఈ జిల్లా 14 మండలాలను కలిగి ఉంది. ఈ జిల్లాలో దాదాపుగా అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు 400 మంది ఉండగా అక్రిడిటేషన్ లేనటువంటి జర్నలిస్టులు దాదాపుగా 600 ఉండగా ఏ ఒక్కరికీ కనీసం ఏ విధమైనటువంటి లబ్ధి అందకపోగా తప్పుడు కేసులతో, ప్రత్యక్ష దాడులతో మంత్రి పేరు వాడుతూ, ఇసుక దందాలు, దసరా మామూళ్లు, భూకబ్జాలు, అక్రమ అరెస్టులు, తప్పుడు రిజిస్ట్రేషన్లు, ప్రత్యక్ష దౌర్జన్యాలు, పరోక్ష బెదిరింపులు, పాశవిక దాడులు, ప్రత్యామ్నాయ మార్గాలతో తోక బంధువులు సైతం జర్నలిస్టులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తూ ఎక్కడికక్కడ వేధింపులతో రకరకాల బెదిరింపులతో పబ్బం గడుపుతున్న పరిస్థితి తప్ప ఎక్కడ కూడా సామాజిక న్యాయం జరగకపోవ డం చూస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నడూ లేని ఈ ఆత్మీయ సమ్మేళనం నేడు ఎవరి రాజకీయ లబ్ధికోసం అని సూటిగా నాజా ప్రశ్నించారు. నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్టులను, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులను వేరు చేస్తూ అక్రిడిటేషన్ లేని జర్నలిస్టులను అనేక రకాలుగా కించపరుస్తూ, అక్రిడిటేషన్ కలిగిన వారిని బెదిరింపులకు పాల్పడుతూ మేము చెప్పినట్లు వినకపోతే జర్నలిజంలో మనుగడ ఉండదు అంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఎక్కడికక్కడ అణిచివేతలకు గురి చేస్తూ ఆడింది ఆటగా పాడింది పాటగా అటు ప్రజలతో మమేకం కానివ్వకుండా సామాన్యులకు ఏ విధమైన న్యాయం జరగకుండా జర్నలిస్టులను కట్టిపడవేసే చర్యలే తప్ప ఎవరికి న్యాయం చేసిన దాఖలాలు లేవు. పెబ్బేరులో ఒక్కో జర్నలిస్టు ఐదు లక్షలు పైగా వెచ్చించి నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు లేవు. హెల్త్ కార్డులు లేవు ఉన్న అవి దేనికి పనికిరాని పానులుగా మాత్రమే మిగిలిపోయాయి. కావున జర్నలిస్టు సంక్షేమం కోసం, రక్షణ కోసం నేటి వరకు ఏ విధమైన చర్యలు చేపట్టకపోగా నేడు ఈ ఆత్మీయ సమ్మేళనంతో ఏం వొరుగుతుందో అర్థం కావడం లేదు.

అదేవిధంగా సమ్మేళనానికి ఆహ్వానం పలికేముందు జర్నలిస్టులబ్ధికోసం ఏం చేయబోతున్నారు అనే కనీస కార్యచరణాత్మకమైన సమాచారం సైతం లేదు. అంటే కేవలం ఒక లంచ్ కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో చెవులకు వినసొం పైన నాలుగు మాటలు చెప్పి ఒంటె పెదవికి నక్క ఆశించినట్టుగా ఎదురుచూపులతో, మరి ఏదో లబ్ధి కలుగుతుందనే కొనప్రాణపు ఆశలతో పూట వెల్లదియ్యడం తప్ప మరి దేనికి పనికిరాదని అర్థమవుతుంది. కావున ఈ ఆత్మీయ సమ్మేళనం రాజకీయ లబ్ధి తప్ప మరి ఏది కాదని జర్నలిస్టులందరికీ అర్థమైనప్పటికీ మంత్రి మంతనాలు తప్ప మరో అంశం ఉండదని తెలిసినప్పటికీ ప్రశ్నించకపోతే ప్రతి జర్నలిస్టు మరో ఐదు సంవత్సరాలు బలికాక తప్పదని నాన్ అక్రిడేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున ఓ జాతీయ అధ్యక్షుడిగా హెచ్చరిక చేస్తున్నాం.

కావున ప్రశ్నించే తత్వం కలిగిన ప్రతి జర్నలిస్టు ప్రజా సంక్షేమం కోసమే ఎందరినో ప్రశ్నించగా లేనిది, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిలదీయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించడం జరుగుతుంది. కావున ఈఆత్మీయ సమ్మేళనంతో నైనామరి జర్నలిస్టులకు లబ్ధి చేకూరునా లేదా రాజకీయ లబ్ధి చేకూరునా..? అనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించడం జరుగుతుంది అన్ని అన్నారు.

# వచ్చేస్తోంది హరిత ఇంధనం

హైదరాబాద్:పెట్రోలు, డీజిల్, సహజ వాయువు (గ్యాస్)కు ప్రత్యామ్నాయ ఇంధనం వచ్చేస్తోంది. పైగా కాలుష్యం వెదజల్లదు కూడా. వ్యక్తిగత, వాణిజ్య రవాణాకు, పారిశ్రామిక అవసరాలకూ వినియోగించే అవకాశం ఉండటం దీని ప్రత్యేకత. అదే 'గ్రీన్ హైడ్రోజన్'. ఈ ఇంధన ఉత్పత్తి త్వరలోనే పట్టాలెక్కేలా, కేంద్ర మంత్రివర్గం ఈనెల మొదటి వారంలో 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్' కు ఆమోద ముద్ర వేసింది. 2030 నాటికి 50 లక్షల టన్నుల వార్షిక గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సమకూర్చుకోవాలనేది లక్ష్యం. ఇందుకోసం పరిశ్రమలు, పరిశోధనా సంస్థలను ప్రోత్సహించేందుకు రూ.19,744 కోట్లు కేటాయించారు. ఫలితంగా, ఈ రంగంలోకి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు లభిస్తాయని అంచనా. దీంతోపాటు రూ.1 లక్ష కోట్ల విలువైన కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చు. దాదాపు 6 లక్షల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశమూ ఉంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నుంచి లభించిన విద్యుత్తును ఉపయోగించి, ఎలక్ట్రోలైజింగ్ ప్రక్రియ ద్వారా గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేస్తారు. నీటిని విడదీసినప్పుడు ఆక్సిజన్, హైడ్రోజన్ లభిస్తాయి. పెట్రోలు, డీజిల్ మండించినప్పుడు వెలువడే కర్బన ఉద్గారాలు.. హైడ్రోజన్ మండినప్పుడు ఉత్పత్తి కావు. ప్రస్తుతం ఒక కిలో హైడ్రోజన్ ఉత్పత్తికి 2–3 డాలర్లు ఖర్చవుతోంది. ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ ఈ ఖర్చు దిగివస్తుందని నిపుణులు భావిస్తున్నారు. అందుకే దీన్ని భవిష్యత్తు ఇంధనంగా భావిస్తున్నారు.


# పదిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

## - కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



గుంతకల్లు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అనంత సంకల్పం పేరిట చేపడుతున్న కార్యక్రమాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలని ఉపాధ్యాయులు, ఎంఈవోలను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. డివిజన్ పర్యటనలో భాగంగా కలెక్టర్ గుంతకల్లు, వజ్రకరూరు మండలాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రభుత్వ పా ఠశాలలు, సచివాలయ భవనాలు, జగన్నకాలనీలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి కలెక్టర్ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పాఠాలకు సంబంధించి పలు ప్రశ్నలను అడిగారు. సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల్లో వెనకబడుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ముగిసిన తర్వాత గ్రామ స్థాయిలోనే విద్యార్థులకు విద్యా వాలంటీర్ల ద్వారా రోజువారీ పాఠాలు రివిజన్ చేయించాలన్నారు. ఆయా గ్రామాల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్య సూచీలు, బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీల గురించి సచివాలయ ఉద్యోగులను ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న ఆహారం అంగన్ వాడీల్లోనే భోజనం చేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా వజ్రకరూర్ మండలంలోని తండాలలో గిరిజన బాల, బాలికలు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని విద్యా సెక్రెటరీలను ఆదేశించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఉగాది నాటికి జిల్లాలో మొత్తం 14 వేల ఇళ్లు నిర్మించి మెగా గహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించుకుందామని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉద్యోగులు, లబ్ధిదారులకు సూచించారు. బుధవారం నాడు గుంతకల్లు అర్బన్ హౌసింగ్ లేఅవుట్లో లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ద్వారా మహిళలకు అందిస్తున్న రూ.35 వేల రుణ సహాయాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. లబ్ధిదారులకు సకాలంలో ఇసుక, సిమెంట్ సరఫరా చేయాలని, బిల్లులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఆర్డీవో రవీంద్ర, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, గుంతకల్లు తహశీల్దార్ రాము, వజ్రకరూర్ తహసీల్దార్ అనిల్ కుమార్, గుంతకల్లు మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న, హౌసింగ్ డీఈ రామకష్ణా రెడ్డి, వజ్రకరూర్ ఎంపీడీవో చంద్రమౌళి, వజ్రకరూర్ ఎంఈవో ఎర్రిస్వామి పాల్గొన్నారు.

# రాజకీయ ఉన్మాదిని తరమికొడదాం:టిడిపి



ఆలూరు:స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను హింసిస్తున్న రాజకీయ ఉన్మాదిని తరిమికొట్టేందుకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉండాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ కోరారు. టిడిపి వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు వర్ధంతి సందర్భంగా ఆలూరు వాసవీ కల్యాణ మండపంలో సుజాతమ్మ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడు ఎన్‌టి.రామారావు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ఉమ్మడి రాష్ట్రాన్ని, విడిపోయిన ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన నాయకుడు చంద్రబాబు అని తెలిపారు. నేడు రాజకీయ ఉన్మాది చేతిలో రాష్ట్ర పజలు నలిగిపోతున్నారని చెప్పారు. నియోజకవర్గ నలుమూలల నుంచి యువత, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేసిన 75 మందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఉన్మాది చేతి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని కోరారు. టిడిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలాల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, టిఎన్ఎస్ఎఫ్, నాయకులు సి.నారాయణరెడ్డి, ఎం.రాజశేఖర్, మీనాక్షి నాయుడు, కృష్ణమ నాయుడు, రఘురెడ్డి, అశోక్, వలీ బాష, భాస్కర్, నర్సప్ప, అరుణదేవి పాల్గొన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు సుందర్ రాజు, కలీముల్లా, రంగస్వామి గౌడ్, మధు బాబు, తురేగల్ నజీర్ అహ్మద్, దయాసాగర్, కొండయ్య చౌదరి పాల్గొన్నారు. అలాగే కోట్ల క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, నాయకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్, మండల ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, తెలుగు మహిళా నాయకులు అగ్రహారం పార్వతమ్మ, ఎమ్మిగనూరు టౌన్ వైడ్ ఎన్‌టిఆర్ అండ్ ఎన్‌బికె ఫ్యాన్స్ సేవా సమితి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని, టిడిపి పట్టణ మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, మదిరే పీర్ బాషా, గోరా బాష, మేటీ వలీ బాషా, మహబూబ్ బాషా, ఆఫ్గన్ వలీ బాషా, టిడిపి ఎస్సీ సెల్ పట్టణ నాయకులు దర్జి మోషన్న, మాల మునిస్వామి, ఎస్.సాల్మన్, జాలవాడి ఏసన్న, వన్నెల మోష, గోనెగండ్ల మాజీ సర్పంచి బోయ రంగముని, పెద్ద మర్రివీడు మాజీ సర్పంచి దస్తగిరి, గంజహళ్లి పెద్ద లక్ష్మన్న, టిడిపి ఎమ్మిగనూరు మండల నాయకులు మాచుమాను దొడ్డి శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల నాగరాజు, పార్లపల్లి పాపా రాయుడు, కడివెల్ల ఉరుకుంద గౌడ్ శంకరన్న పాల్గొన్నారు.

# దుర్మార్గ పాలనకు చర్మ గీతం పాడాలి

## టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు



ఆదోని:రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుష్ట పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు కోరారు. ప్రభుత్వాస్పత్రి నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. బ్రిటీష్ కాలం నాటి చీకటి జిఒలను ప్రవేశపెట్టి రాజకీయ నాయకులను, ప్రజా సంఘాల నాయకులను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న సభలకు వస్తున్న ప్రజాదరణను చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హడలెత్తిపోతున్నారని తెలిపారు. జిఒ 1ని హైకోర్టు కొట్టేనా ప్రభుత్వం తగ్గకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి హయాంలో పాదయాత్రకు ఆంక్షలు పెట్టి ఉంటే వైసిపి నాయకులు రాష్ట్రంలో తిరిగేవారా అని నిలదీశారు. వ్యక్తిగత వ్యవహారాలపై రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీనియర్ అభిమానులను సన్మానిస్తామని మీనాక్షి నాయుడు తెలిపారు. నియోజకవర్గం లో వంద మంది సీనియర్ ఎన్‌టిఆర్ అభిమానులను గుర్తించి వారికి మెమొంటో, శాలువా కప్పి అభినందిస్తామని చెప్పారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టిడిపి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, కార్యదర్శి బుద్ధారెడ్డి, నాయకులు తిమ్మప్ప, అప్సర్ బాష, లక్ష్మీనారాయణ, అల్తాఫ్ హుస్సేన్, వాల్మీకి వెంకటేష్, రంగన్న, ఈరన్న, కాశీ, సాధికా బేగం, బాబు నాయుడు, రవి, మహబూబ్ బాషా, సజ్జత్, సుబ్బు, వీరేష్ ఉన్నారు. ఆదోని టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, ముస్లిం పట్టణ నాయకులు సౌదీ రవూఫ్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, ఆత్మ మాజీ ఛైర్మన్ సాంబంగల్ ఫక్రుద్దీన్, ఎల్ఎల్‌సి మాజీ ఛైర్మన్ రామస్వామి, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను పరిధి పెంచాలి



కడప : వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిధిని రూ.5 లక్షలకు పెంచాలని, అలాగే పొదుపులను రూ.3 లక్షలకు పెంచాలని మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వి. రామచంద్రారెడ్డి కార్యాలయంలో ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తయారుచేసిన ఆదాయపన్ను సాఫ్ట్‌వేర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దాదాపు 8 సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన ఏ బడ్జెట్ లోనూ వ్యక్తిగత ఆదాయపన్ను పరిధిని పెంచిన దాఖలాలు లేవని తెలిపారు. ప్రతి సంవత్సరమూ జిమిక్కులు చేస్తూ ఉందని అన్నారు. గతంలో ఈ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండంగా వ్యక్తిగత ఆదా యపన్ను పరిధి అయిదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేసిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా ఆదాయపన్ను పరిధిని పెంచలేదని అన్నారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ కార్యాల యంలో ఉపాధ్యాయులందరికీ ఉచితంగా చేసి ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ ఇస్తారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్య క్షులు లెక్కల జమాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెట్రోల్ ధరలకు అంతే లేదని చెప్పారు. వ్యక్తిగత ఆదాయపన్ను మాత్రం కేంద్ర ప్రభుత్వం పెంచకపోవడం దారుణమన్నారు. మధ్యతరగతి వర్గం ఈ ధరలతో ఎలా బతుకు ఈడుస్తుందని అనే ఆలోచన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం భవిష్యత్తు ఎన్నికలలో దృష్టిలో పెట్టుకుని ఆదాయ పన్ను పరిధిని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జక్రియ, వైఎస్ఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామలక్ష్మి రెడ్డి, బాధ్యులు నారాయణరెడ్డి, లక్ష్మయ్య,ఆంజనేయులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ లక్ష్యాన్ని సాధించాలి : కలెక్టర్




కడప : ప్రణాళికతో గృహ నిర్మాణ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ వి.విజరు రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సభాభవన్‌లో జెసి సి.ఎం. సాయికాంత్‌వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పీడీ. కృష్ణయ్యతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఒటిఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్‌తో పాటు. అభివృద్ధి పనులు, పథకాల అమలు తీరు, పురోగతి వంటి వాటిపై ఆర్‌డిఒలు, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు వారికి సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారమూ ప్రగతి నివేదికలు అందజేయా లన్నారు. ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమావేశనికి వచ్చేముందు సమగ్ర నివేదికలతో, అవగాహన కలిగి అడిగిన ప్రశ్నలకు కచ్చితమై సమాధానం చెప్పాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో రోజూ సమీక్ష చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూ పాలని అన్నారు. ప్రాధాన్యత భావన నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని అన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లతో అవస్థలెన్నో..!



తెనాలి:నిత్యం రద్దీగా ఉండే రోడ్డు అధ్వాన్యంగా తయారై నడిరోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. దీర్ఘకాలికంగా రోడ్డు దుర్భరంగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు.దీంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. తెనాలి-విజయవాడ ప్రధానమైన రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. బస్టాండ్ నుంచి పరిశీలిస్తే ఆటో నగర్ వరకూ డివైడర్ ఉంది. దీంతో వాహనాల రాకపోకలు ఒన్‌వేలో వెళ్ళాల్సిందే. ఈ మార్గంలో నందివెలుగు నుంచి తెనాలి వచ్చే క్రమంలో ఆటోనగర్, సోమసుందరదపాలెం, విస్సార్ కళాశాల వద్ద రోడ్డు పూర్తిగా పాడైంది. నడిరోడ్డులో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ద్విచక్రవాహనం మొదలు, కార్లు, ఆటోలు, బస్సులు అన్నీ ఆగి నెమ్మదిగా వెళ్ళాల్సిందే. అయినా ఒళ్ళు హూనం కాక తప్పదు. ఈ పరిస్థితి ఇప్పటిది కాదు. దాదాపు నాలుగేళ్లుగా ఈ రోడ్డు దుస్థితి ఇలాగే ఉంది. ఈ మార్గంలో ఉద్యోగులు, వ్యాపారులు, అధికారుల నిత్యం తిరుగుతూ ఉంటారు. అయితే ఏ ఒక్కరూ రోడ్డు మరమ్మతులపై దృష్టి సారించకపోవటం బాధాకరం. పెదరావూరు నుంచి ఆటోనగర్ వరకూ నాలుగు లైన్ల విస్తరణలో భాగంగా బస్టాండ్ నుంచి ఆటో నగర్ వరకూ ఓ వైపు మాత్రమే రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. రెండో వైపు అలాగే వదిలేశారు. ఏళ్లు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. రోడ్డు నిర్మాణం వంకతో కనీసం మరమ్మతులు కూడా చేపట్టడం లేదు.అయితే ఏ ఒక్కరూ రోడ్డు మరమ్మతులపై దృష్టి సారించకపోవటం బాధాకరం. పెదరావూరు నుంచి ఆటోనగర్ వరకూ నాలుగు లైన్ల విస్తరణలో భాగంగా దీంతో వాహన చోదకులు బాగున్న రోడ్డులో ఎదురుగా ప్రయాణించటం, రోడ్డు ప్రమాదాలకు గురికావటం పరిపాటిగా మారింది. అధికారులు మాత్రం రోడ్డు నిర్మాణం చేపట్టకుండా వాహన చోదకులు ఇష్టానుసారం ప్రయాణించకుండా డివైడర్లు ఏర్పాటు చేశామని, వాటి ప్రకారం ఎటు వెళ్ళాల్సిన వాహనాలు అటుగానే వెళ్ళాలని, నిబంధనలు అతిక్రమిస్తే అపరాద రుసుం వసూలు చేస్తామని బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రమాదాల తీవ్రతను, రోడ్డు దుస్థితిని, దృష్టిలో ఉ ంచుకోని కనీసం మరమ్మతులైనా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నాడు అభివృద్ధి..నేడు విలీనం..!




చిలమత్తూరు:ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా పాఠశాలల అభివద్ధి, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు నిధులను మంజూరు చేస్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో పలు అభివృద్ధి పనులనూ చేపట్టారు. నాడు-నేడు అభివృద్ధి పనులను ఇలా ఉంచితే నూతన విద్యావిధానం పేరుతో తీసుకొస్తున్న కొత్త సంస్కరణలు పాఠశాలల మనుగడకే ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్నాయి. నూతన విద్యావిధానా నికి అనుగుణంగా ఇప్పటికే పలు పాఠశాలలను ప్రభుత్వం విలీనం చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలు విలీనం పేరుతో మూతబడ్డాయి. నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేసిన పాఠశాలలు కూడా విలీనం కావడంతో ఆ తరగతి గదులన్నీ ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. అభివద్ధి పేరుతో ప్రభుత్వం ఖర్చు చేసిన ప్రజాధనం వథా అయ్యింది. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీలతో పాటు, ఆయా గ్రామాల్లో పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధులతో నిర్మాణ పనులనూ పూర్తి చేశారు. పనుల అనంతరం ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు వాటిని ప్రారం భించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, విలీనం అంశం రాగానే కొత్త కష్టాలు వచ్చాయి. అన్ని వసతులతో పాఠశాల ఉన్నా, అది వేరే పాఠశాలలో విలీనం కావడంతో నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి. విలీనం అయిన పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే ప్రభుత్వ నిర్ణయం ఎంత తెలివితక్కువగా ఉందో ఇట్టే అర్థం అవుతోంది. చిలమత్తూరు మండలంలో మొదట విడతలో సోమగట్ట ప్రాథమిక పాఠశాలకు రూ.12.67 లక్షలు, చిలమత్తూరు ప్రాథమిక పాఠశాలలో రూ.19 లక్షలతో నాడు-నేడు కింద అభివృద్ధి పనులు చేశారు. ఈ పనులు జరిగే సమయంలో సోమగట్ట పాఠశాలలో 56 మంది విద్యార్థులు ఉన్నారు. నూతన విద్యావిధానం అమల్లోకి రావడంతో ఈ పాఠశాలలోని 3,4,5 తరగతులు పక్క పాఠశాలలోకి విలీనం అయ్యారు. ఇక్కడున్న విద్యార్థులు వేరే పాఠశాలలకు వెళ్లడంతో సోమగట్ట పాఠశాలలో ప్రస్తుతం 20 మంది విద్యార్థులే మిగిలారు. చిలమత్తూరు ప్రాథమిక పాఠశాలలో 111 మందికి గాను విలీనం అనంతరం 37 మంది మిగిలారు. ఇక్కడ విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న కారణంతో ఈ పాఠశాలలను మూసివేత దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నాడు-నేడు పనులు, విలీనం అంశాలను పరిశీలిస్తే అధికారుల అవగాహన రాహిత్యమా.? ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతాయి. చిలమత్తూరు మండల వ్యాప్తంగా రెండవ విడతలో ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో కలుపుకుని 30 పాఠశాలను ఎంపిక చేశారు. ఇందులో గాద్రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాల, చిలమత్తూరు బీసి కాలనీలోని పాఠశాలలను రెండవ విడతలో నాడు-నేడు కోసం ఎంపిక చేశారు. విద్యాశాఖ అధికారుల తెలిపిన వివరాల మేరకు ఎంపిక చేసే సమయంలో గాద్రాళ్లపల్లిలో 26 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులోని 3,4,5 తరగతుల విద్యార్థులను చిలమత్తూరు హైస్కూల్‌లో విలీనం చేయడంతో ఆ సంఖ్య 11కు పడిపోయింది. అప్పటికే ప్రభుత్వం ఈ పాఠశాలలో నాడు-నేడు కింద రూ.12 లక్షలతో అభివృద్ధి పనులను చేసింది. ఇక చిలమత్తూరు బీసీ కాలనీలోని పాఠశాల ఎంపిక సమయంలో 37 మంది ఉండగా 3,4,5 తరగతులను చిలమత్తూరు హైస్కూల్‌లో విలీనం చేయడంతో ప్రస్తుతం ఆ పాఠశాలలో 11 మంది విద్యార్థులే మిగిలారు. ఈ పాఠశాల అభివృద్ధికి రూ.12 లక్షలతో పనులు జరిగాయి. విలీనం అనంతరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో వచ్చే సంవత్సరం చిలమత్తూరు బీసీ కాలనీలోని పాఠశాల ఉంటుందా.? ఉండదా..? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

అభివృద్ధి చేయాల్సిన పాఠశాలను గాలికి వదిలేసి...

నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల ఎంపిక విషయంలో అధికారులు సరైన ప్రణాళికతో ముందుకెళ్లలేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన పాఠశాలలను వదిలేసి, విలీనం అయ్యే పాఠశాలల్లో పనులు చేసి నిధులను వృథా చేశారు. చిలమత్తూరు మండల పరిధిలోని వీరాపురం పంచాయతీలో ఉన్న వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. మొదట విడత నాడు-నేడులో ఎంపిక చేసి గ్రామంలో ఉన్న పాఠశాలకు మరమతులు చేశారు. అయితే ఇక్కడ తరగతి గదులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేవు. దీంతో లక్ష్మీపురం సమీపంలో దాతలు, ఎంపిపి పురుషోత్తమ రెడ్డి సహకారంతో అదనపు గదులు నిర్మించారు. ఈ పాఠశాలలో 6,7,8 తరగతులలో 90 మంది విద్యార్థులు ఉన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన : అయ్యన్నపాత్రుడు

తాడికొండ: రాష్ట్రంలో రాక్షస, సైకో పాలన సాగు తోందని టిడిపి నేత, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు చింత కాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. మండలంలోని మోతడకలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో అయ్యన్న పాత్రుడు పాల్గొ న్నారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవి ష్కరించారు. టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, ఎన్టీఆర్ యుగపురుషుడని కీర్తించారు. ఎన్టీఆర్ పరిపాలించిన కాలం స్వర్ణ యుగంగా అభివర్ణించారు.ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షసులు, దుర్మార్గులు,సైకో పరిపాలనలో ఉన్నామని, సైకో పాలన పోవాలంటే,సైకిల్ రావాలన్నారు. మనం,మన పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే టిడిపి అధికారంలోకి రావాలి..దాని కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు శ్రావణ్ కుమార్,ధూళి పాళ్ళ నరేంద్ర, వై వి ఆంజనేయులు,భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.



# గడువులోగా నిర్మాణం గగనమే

మహబూబ్‌నగర్:జిల్లా కేంద్రానికి తలమానికంగా నిలిచేలా ఇండోర్ స్టేడియం మంజూరైంది. ఆగస్టు 29న క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దేలా, జాతీయ స్థాయి పోటీలను నిర్వహించేలా సదుపాయాలు ఉండే ఈ మల్టీపర్పస్ మైదానం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని జిల్లా యువత ఎదురుచూస్తోంది. పనులు మాత్రం నత్తకు నడక నేర్పేలా సాగుతున్నాయి. అధునాతన మల్టీపర్పస్ ఇండోర్ మైదానం నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరయ్యాయి. రెండో అంతస్తు కోసం మరో రూ. 2.79 కోట్లు కేటాయించారు. గుత్తేదారుకు రూ. 5కోట్ల వరకు నిధులు అందినా పనులు నత్తనడకనే సాగుతున్నాయి. పనులు నాణ్యంగా, వేగంగా సాగాలంటే క్రమం తప్పకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలి. కానీ మంత్రి లేదా ఉన్నతాధికారులు వస్తున్నారంటేనే పనులు పర్యవేక్షించే అధికారులు మైదానంలో కనిపిస్తున్నారు. ఫిబ్రవరిలోగా పనులు పూర్తిచేయాలని ప్రభుత్వం గుత్తేదారుకు గడువు విధించింది. గోడల నిర్మాణం, ప్లాస్టింగ్ వరకే పనులు పూర్తయ్యాయి. ఇంకా ఫ్లోరింగ్ పనులు ప్రారంభించనే లేదు. పైకప్పు, రెండో అంతస్తులో ప్రేక్షకులు కూర్చునేందుకు కుర్చీలు, ఫర్నీచర్ ఏర్పాటు చేయటంతో పాటు రంగులు వేయాలి. ఈ పనులన్నీ జరగాలంటే మరో మూడు, నాలుగు నెలల సమయం పడుతుంది. ఇటీవల స్టేడియానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాత్రం ఫిబ్రవరిలో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితి చూస్తే గడువులోగా గుత్తేదారు పనులు



పూర్తిచేసే అవకాశం కనిపించటం లేదు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే నిష్ణాతులైన వివిధ క్రీడాంశాల శిక్షకులను నియమించేందుకు ఆస్కారం ఉంది. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్, బాక్సింగ్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, జూడో, నెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలను కూడా సాధన చేయొచ్చు. జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారయ్యే అవకాశం ఉంటుంది. జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలను కూడా మహబూబ్‌నగర్ వేదికగా నిర్వహించొచ్చు. పనులు ఊపందుకున్నాయి. చుట్టూ గోడల నిర్మాణం పూర్తయి ప్లాస్టింగ్ పనులు తుదిదశకు చేరాయి. మిగతా పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే నెలలో పూర్తి చేసేలా చూస్తాం. ఇండోర్ మైదానంి వస్తే ఎన్నో ఇండోర్ క్రీడాంశాల శిక్షకులు ఇక్కడికి వచ్చి క్రీడాకారులను తీర్చిదిద్దుతారు.

# ప్రధాన వీధుల్లో మెరుగు.. శివారులో మురుగు



మహబూబాబాద్ ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య పనులు జరుగుతుండగా విలీన గ్రామాలు, శివారు కాలనీల్లో మురుగు నీరు, ఎక్కడ పడితే అక్కడ చెత్త ఉంటోంది. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరగడంతో దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కాల్వలు శుభ్రం చేయకపోవడంతో రహదారులపై మురుగు ప్రవహిస్తోంది. పారిశుద్ధ్య కార్మికులు ఉన్నా.. సిబ్బంది కొంతమంది వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తుండడంతో సమస్య పరిష్కారం కావడం లేదు. కొన్ని కాలనీల్లో రెండు, మూడు రోజులకు ఒకసారి, మరికొన్ని ప్రదేశాలకు వారానికి ఒక్కసారి మాత్రమే పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. జీతభత్యాలు, వాహనాల నిర్వహణ, ఇతర ఖర్చులను కలుపుకొని ఏడాదికి సుమారు రూ. 3 కోట్లకు పైగానే నిధులు ఖర్చు చేస్తున్నా పారిశుద్ధ్య సమస్యకు పరిష్కారం లభించడం లేదు. పట్టణంలో చెత్త సేకరణపై 'న్యూస్‌టుడే' పరిశీలించగా పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పడకేశాయి. ఇంటింటా తడి చెత్త, పొడి చెత్త సేకరణ జరుగుతున్నా కొన్ని ప్రాంతాల్లోని పలు సంస్థల సముదాయ ప్రాంతాలపై దృష్టి సారించాలి. ఆసుపత్రులు, హోటళ్లు, మాంసాహార, కూరగాయల దుకాణాలు అధికంగా ఉండే పరిసరాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి. శివారు కాలనీల్లో సిబ్బందిని పెంచాలి. ప్రధానంగా పందుల బెడదను నియంత్రించాలి.

# మిర్చి రైతుల నిలువు దోపిడీ..!

మహబూబాబాద్ :మిర్చి రైతును వ్యాపారులు నిలువుదోపిడీ చేస్తున్నారు.. చిల్లర కాంటాలను నియంత్రించాల్సిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. రైతులు మొదట తెంపిన మిర్చిని విక్రయానికి వస్తోంది. మహబూబాబాద్ మార్కెట్‌లో కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో చిల్లర వ్యాపారులు ఇదే అదునుగా భావించారు. అనుమతులు లేకుండా తక్కువ ధరకు కొనుగోలు చేసి తూకంలోనూ రైతులకు మోసానికి గురి చేస్తున్నారు. నేరుగా రైతుల మిర్చి కల్లాల వద్దకు వెళ్లి బేరసారాలు ఆడి వరంగల్, ఖమ్మం మార్కెట్లలో క్వింటాలుకు రూ. 21 వేలు పలుకుతుండగా గ్రామాల్లో రైతుల నుంచి రూ. 18,500 నుంచి రూ. 19 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. పెట్టుబడి అప్పు, కూలీ సొమ్ము చెల్లించేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు చిల్లర వ్యాపారులకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో పాటు రూ. 100కు రూ. 5 చొప్పున కమీషన్ తీసుకుంటూ రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లపై ఈనెల 12వ తేదీన మార్కెట్ అధికారులు, వ్యాపారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కొందరు వ్యాపారులు ఈనామ్ ద్వారా కొనుగోలు చేయాలని, మరికొందరు బహిరంగ పాట ద్వారా



చేపట్టాలనడంతో సమావేశం మరోసారికి వాయిదా వేసినట్లు సమాచారం. అధికారులు స్పందించి మహబూబాబాద్ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభించి నష్టం జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. నెల రోజుల కిందట మిర్చి తెంపిచ్చాం. పూర్తిగా ఆరిపోయింది. మహబూబాబాద్ మార్కెట్‌లో కొనుగోళ్లు ప్రారంభించలేదు. ఖమ్మం, వరంగల్ మార్కెట్‌కు తీసుకెళ్దామంటే వాహనదారులు కిరాయి అధికంగా అడుగుతున్నారు. కూలీల కోసం తెచ్చిన అప్పు తీర్చక స్థానికంగానే అమ్మాల్సి వస్తోంది. మహబూబాబాద్ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలి.

# నీటి వనరు.. నిర్వహణ కనరు!



సంగారెడ్డి అర్బన్, హత్నూర, కల్హేర్: నీటి వనరుల పూర్వవైభవానికి ప్రభుత్వం కృషి చేస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. వాటి నిర్వహణ కొరవడి అస్తవ్యస్తంగా మారింది. జిల్లాలో రెండేళ్ల నుంచి భారీ వర్షాలకు దెబ్బతిన్న వాటికి ఇప్పటివరకు మరమ్మతు చేపట్టలేదు. కొత్త చెరువుల తవ్వకాల ఊసేలేదు. కాళేశ్వరం కాలువ పను లు నెమ్మదిగా సాగుతున్నాయి. ప్రస్తుతం అనువైన సమయం. అధికారులు దృష్టి సారిస్తే ప్రయోజనం ఉంటుంది. జిల్లాలో గతేడాది భారీ వర్షాలకు చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయి. నారాయణఖేడ్, అందోలు, కంది, సిర్గాపూర్, కల్హేర్ మండల పరిధిలో 27 నీటి వనరులకు గండ్లు పడటంతోపాటు కోతకు గురయ్యాయి. వాటికి మరమ్మతుకు తాత్కాలికంగా, శాశ్వతంగా రూ. 2.50 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఒక్కో చెరువు, కుంటకు అధికారులు అంచనా తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇప్పటివరకు ఆమోదం లభించలేదు. వీటిపై సర్కారు సత్వరం స్పందిస్తేనే పనులు చేపట్టి పూర్తి చేసే అవకాశం ఉంటుంది. లేనట్టయితే సాగుకు ఆయా ఆయకట్టు దారులు దూరం కావాల్సిందే. రెండేళ్ల కిందట కురిసిన వర్షాలకు గండ్లు పడిన కందిలోని దేవుని చెరువు మరమ్మతుకు ర్యెడు నెలల కిందట రూ. 45 లక్షలు, కొండాపూర్ మండలం మల్లేపల్లి పెద్ద చెరువుకు రూ. 40 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. వీటికి టెండర్లు పిలిచారు. ఒప్పందం చేసుకుని పనులు ప్రారంభించాల్సి ఉంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కొత్తగా ఎనిమిది చెరువులు, కుంటల తవ్వకానికి ప్రభుత్వం రూ. 56.48 లక్షలు కేటాయించింది. వాటిలో కేవలం మూడింటికి టెండర్లు పిలవడంతో, ఒప్పందం జరిగింది. ప్రస్తుతం భూసేకరణ తుది దశకు చేరింది. మిగిలిన వాటికి టెండర్లు పిలువాల్సి ఉంది. ః నల్లవాగు ప్రాజెక్టుకు రూ. 24.14 కోట్లు మంజూరు చేసినా, మూడేళ్ల నుంచి పనులు నత్తనడకన సాగుతున్నాయి. మిషన్ కాకతీయ మొదటి విడత మినహా మిగిలిన రెండు, మూడు, నాలుగు విడతల్లో పనులు ఇంకా పూర్తి కాలేదు. ఆయా పనులు ఈఏడాదిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# దూది నిల్వలతో దద్దుర్లు

మహబూబ్‌నగర్:గిట్టుబాటు ధర లేకపోవడంతో పత్తిని ఇంట్లోనే నిల్వ చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మూడు నెలలుగా ఇంట్లోనే పత్తిని ఉంచుతుండటంతో నల్ల పురుగు తయారవుతోంది. చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ దురద, దద్దుర్లు వస్తున్నాయి. మరి కొందరికి కురుపులు ఏర్పడుతున్నాయి. ఒళ్లంత మచ్చలు వస్తున్నాయి. పత్తి నుంచి వచ్చే దుమ్ము, ధూళిని పీలుస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. రాత్రి సమయంలో నిద్రకూడా కరవుతోంది. ఉమ్మడి జిల్లాలోని పత్తిని నిల్వ చేసుకున్న పలు కుటుంబాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ధర లేక.. : పత్తి రైతులు పలుచోట్ల వ్యాపారుల వద్దే విత్తనాలు, రసాయనాలు ఉద్దెరకు తీసుకొచ్చారు. కూలీల కోసం అప్పులు చేశారు. వ్యాపారులకే విక్రయిస్తామని ఒప్పందాలు చేసుకున్నారు. వచ్చిన దిగుబడిని ప్రస్తుతం ఉన్న ధరకు విక్రయిస్తే వ్యాపారుల వద్ద తీసుకున్న అప్పులకు కూడా సరిపోని పరిస్థితి.

# మట్టి తరలింపు.. గుట్టు తేల్చాల్సిందే!

సంగారెడ్డి: హత్నూర మండలం రెడ్డిఖానాపూర్‌లో రూ.కోట్ల విలువైన మట్టిని తరలించుకుపోయిన అంశమై తాజాగా వివాదం తలెత్తింది. ఈ విషయంలో అధికారులే అంతా చేసి తమను ఇబ్బందుల పాలు చేస్తున్నారని స్థానిక సర్పంచి సుశీలమ్మ భర్త, కాసాల పీఏసీఎస్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది. మండల పరిషత్తు సభలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సమక్షంలోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో వేదనకు గురై తన భార్య సర్పంచి పదవికి రాజీనామా చేస్తోందంటూ ఆ పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ వ్యవహారంలో తమ పార్టీ సభ్యులే తనను అవమానించారని ఆయన ఆందోళన వ్యక్తం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రామంలోని మామిడిచెరువు మట్టిని అమ్మితే నీటివనరు బాగుపడటంతో పాటు, ఊరు అభివృద్ధి చేసుకునేందుకు నిధులు అందుతాయని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తమకు చెప్పారని సర్పంచి అంటున్నారు. దీంతో గతేడాది ఏప్రిల్‌లో వేలం వేయగా ఒకరు ముందుకొచ్చి రూ. 1.90 కోట్లు చెల్లించేందుకు అంగీకరించారు. ముందస్తుగా పంచాయతీకి రూ. 18లక్షలు ఇచ్చి, మట్టి తరలింపు మొదలుపెట్టారు. అయితే ఒకేసారి మొత్తం జమచేస్తేనే తరలించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయంటూ తహసీల్దారు అడ్డుకున్నారు. ఆ కొద్దిరోజులకే మరో వ్యక్తిని తెరమీదకు తెచ్చారని గ్రామస్థులు చెబుతున్నారు. అలా రూ. 1.90 కోట్లకు బదులు కేవలం రూ. 75లక్షలకే అనుమతిచ్చారంటున్నారు. ఇదంతా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కనుసన్నల్లోనే జరిగిందని మండల పరిషత్తు సమావేశంలో ఆయన ఎదుటే దామోదర్‌రెడ్డి వెల్లడించడం గమనార్హం. పూడికతీతకు సంబంధించి ఫిబ్రవరి 2022లో వేలం అయినట్లు అధికారుల వద్ద పంచాయతీ లెటర్‌హెడ్ దొరికింది. ముగ్గురు పోటీపడగా చివరకు ఒకరు రూ. 20 లక్షలకు దక్కించుకున్నట్లు



అందులో పేర్కొన్నారు. ఇదంతా అవాస్తమని, సర్పంచి సంతకం ఫోర్జరీ చేశారని పంచాయతీ పాలకవర్గం ఆరోపిస్తోంది. ఏప్రిల్‌లో వేలం జరిగి రూ. 1.90 కోట్లకు ఒప్పందం కుదిరితే, అందుకు భిన్నంగా రూ. 20 లక్షలకే అప్పగించినట్లు చూపుతుండటం మోసమోనని వారు చెబుతున్నారు. ఈ అంశమై సమగ్ర విచారణ చేసి వాస్తవాలను నిగ్గుతేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు రావడం, విచారణ చేయాలని కోరడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంటనే రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పూడికతీత పనిలో తొలి నుంచి అధికారుల తీరు అనుమానాస్పదంగానే ఉంది. ఈ మట్టిని ఎందుకు అమ్మారో కూడా వారి వద్ద సరైన సమాధానం లేదు. కేవలం రాజకీయ ఒత్తిళ్లకు లొంగి దర్జాగా మట్టిని అమ్ముకుంటున్నారనే అప్పట్లోనే ఆరోపణలొచ్చాయి. స్థానికులు ఈ దందాను అడ్డుకునేందుకు ప్రయత్నించినా, పోలీసులతో భయపెట్టించి మరీ మట్టిని తరలించేలా చూశారు. కనీసం ఇప్పుడు కూడా ఈ అంశమై వాస్తవాలు చెప్పడం లేదు. మండల పరిషత్తు సభలో వచ్చిన ఆరోపణలపై విచారణ ప్రక్రియ మొదలయిందా అని ఆర్డీవో నగేష్‌ను అడగ్గా.. తనకు పూర్తి సమాచారం లేదన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు కనీసం స్పందించడం లేదు.

# తెరచుకోని తలుపులు.. నిర్వహణకు నిధులు



నల్గొండ:ప్రజలకు జ్వరం వస్తే ఆస్పత్రికి వెళ్లినట్లే.. పంటలకు తెగులు వస్తే రైతులు కూడా రైతు వేదికల వద్దకు వెళ్లాలనే లక్ష్యం నీరుగారుతోంది. నిర్మాణాలు పూర్తయి ఏడాది గడుస్తున్నా వాటి తలుపులు తెరిచే వారు కరవయ్యారు. పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యంతో రైతు వేదికల వద్ద విధులు నిర్వహించాల్సిన ఏఈవోలు ఏమాత్రం పట్టించుకోవట్లేదు. కొన్ని చోట్ల సర్పంచులు గోదాంగా మార్చుకున్నారు. దీంతో రైతులకు ప్రయోజనం లేకుండా పోతోంది. నల్గొండ జిల్లాలో ప్రభుత్వం సుమారు రూ. 31 కోట్లతో 140 రైతు వేదికలను నిర్మించింది. నిత్యం రైతు వేదికల వద్ద క్లస్టర్ అధికారులు విధులు నిర్వహించాలి. పంటల సాగు, మందుల పిచికారీ, రాయితీ విత్తనా లు, నూతన వంగడాలు, రైతు బంధు నమోదు, భూసార పరీక్షలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ప్రతి వారం రెండు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. కానీ అధికారులు అవేమీ పట్టించుకోవడం లేదు. కొంత మంది ఏఈవోలు లొసుగులతో తేదీలను మార్చుతూ వేదికల వద్ద ఒకే రోజే పదుల సంఖ్యలో ఛాయచిత్రాలు దిగి నిత్యం విధులకు వెళ్లినట్లు ఉన్నతాధికారులకు సమాచారమిస్తూ విధులకు బురిడీ కొడుతున్నట్లు ఆరోపణలున్నాయి. గత నెలలో జరిగిన జిల్లాపరిషత్తు స్థాయీ సంఘాల సమావేశంలో ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డి వ్యవసాయశాఖ అధికారులను ఈ విషయంపైన నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే వేదికలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించినా అధికారుల తీరు మారలేదు. వేదిక తలుపు తెరవకున్నా.. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకున్నా.. ప్రభుత్వం నిర్వహణ ఖర్చుల కింద ఒక్కో వేదికకు రూ. 45వేల చొప్పున సుమారు రూ. 1.42 కోట్లు విడుదల చేసింది. జిల్లాలోని తిప్పర్తి మండల పరిధిలో మూడు క్లస్టర్లు ఉండగా.. వాటిని ఇప్పటి వరకు ప్రారంభించలేదు. వాటికి కూడా నిర్వహణ ఖర్చులు మంజూరు చేశారు. నిరుపయోగంగా ఉన్న వాటికి నిధులు మంజూరు చేస్తే దుర్వినియోగమవుతాయనే ఆరోపణలున్నాయి. రైతులకు శిక్షణ కార్యక్రమాలతో పాటు వేదికల వద్ద మౌలిక సౌకర్యాల కల్పించి నిత్యం అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మార్కెట్ ఏర్పాటుపై మీనమేషాలు

సూర్యాపేట:మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనం దిస్తోంది. ఏటా మత్స్య సహకార సంఘాలకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. దీంతో జిల్లావ్యాప్తంగా చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. కానీ, మీనాల విక్రయానికి ప్రత్యేకంగా మార్కెట్ సదుపాయం లేక వృత్తిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రవాణా ఖర్చులు భరించి హైదరాబాద్, విజయవాడ, ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్మినా గిట్టుబాటు ధర రావడం లేదని వాపోతున్నారు. రవాణా ఖర్చులు భరించలేని వారు స్థానికంగానే దళారులకు విక్రయిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా 140 వరకు మత్స్యకార సహకార సంఘాలు ఉన్నాయి. వీటిల్లో 15,847 మంది మత్స్యకారులు మీనాల పెంపకంతో ఉపాధి పొందుతున్నారు. గతంలో చేపల ఉత్పత్తిపై పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందిస్తుండటంతో ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టిసారించారు. జిల్లాలో 578 చెరువుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 243.81 లక్షల చేప పిల్లలను వదిలారు. ఏటా 520 మెట్రిక్ టన్నుల వరకు మత్స్యాలు ఉత్పత్తి అవుతుంటాయి. మాంసాహారం, శాకాహారానికి సంబంధించి విక్రయాలు జరపడానికి సూర్యాపేటలో సమీకృత మార్కెట్‌లో నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం



తుది దశకు చేరుకుంది. కోదాడ, తిరుమలగిరి, హుజూర్‌నగర్, నేరేడుచర్లలో ఎక్కడా మార్కెట్లు లేవు. జిల్లా వ్యాప్తంగా ఉత్పత్తి ఏటా పెరిగితేనే మార్కెట్ ఏర్పాటుకు అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. చాలా సహకార సంఘాలు చెరువుల్లో ఉత్పత్తయిన మీనాలను దళారులకు గుత్తగా విక్రయిస్తున్నారు. ఫలితంగా నష్టాలు ఎక్కువగా వస్తున్నాయని మత్స్యకారులు వాపోతున్నారు. ప్రత్యేకంగా మార్కెట్ నిర్మిస్తే విక్రయాలకు అవకాశాలు పెరిగి మెరుగైన ఉపాధి పొంది ఆర్థికంగా బలోపేతమవుతామని పలువురు మత్స్యకారులు చెబుతున్నారు.

# దొడ్డు బియ్యం మాకొద్దు !-చేతులు మారుతున్న వైనం



కొత్తకోట:మారుతున్న కాలానికి అనుకూలంగా సామాన్య, మధ్య తరగతి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు వచ్చింది. ఆర్థికంగా లేకపోయినా కూలీ చేసైనా ఆ డబ్బులో భోజనానికి సన్న బియ్యం కొని తినడం అలవాటుగా మారింది. కాని ప్రజాపంపిణీలో దొడ్డుబియ్యం సరఫరా కావడంతో దళారుల పంట పండుతోంది. పౌరసరఫరాల శాఖ అందించే రేషన్‌లో వచ్చిన దొడ్డు బియ్యాన్ని కిలో రూ. 10 చొప్పున దళారులకు అమ్మేసుకుంటున్నారు. రెండేళ్లుగా సన్న బియ్యం సరఫరా చేసిన పౌరసరఫరాల శాఖ వాటి స్థానంలో దొడ్డు రకం హంస బియ్యం అందిస్తున్నది. తాజాగా కేంద్రం ఒక్కరికి 5 కిలోల ఉచిత బియ్యాన్ని డిసెంబర్ వరకు ప్రకటించగా వాటిని మాత్రమే ఈ నెలలో పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తున్నది. అవి కూడా దొడ్డురకాలు కావడంతో లబ్ధిదారుల్లో అయిష్టత వ్యక్తమవుతోంది. గరీబ్ కల్యాణ్ యోజనలో భాగంగా కేంద్రం ప్రభుత్వం ప్రతి వ్యక్తికి 5కిలోల బియ్యం గత ఏడాదిన్నర కాలంగా ఉచితంగా అందజేయగా రాష్ట్ర ప్రభుత్వం సైతం మరో 5 కిలోలు వీటికి కలిపి ఇచ్చింది. రాష్ట్రంలో దొడ్డు (హంస) బియ్యం స్థానంలో సన్న రకాల నిల్వలు పెరిగిపోవడంతో రెండేళ్ల నుంచి పౌరసరఫరాల్లో వాటినే ప్రజలకు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమైంది. వాటిని వినియోగించి అవసరాలకు సన్న రకాలు కొనుగోలు చేయడం మానేశారు. గత ఆరు నెలలుగా మిల్లర్లు సీఎంఆర్ పేరుతో ఇవ్వాల్సిన గ్రేడ్-1లో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. అయితే ఇవి కూడా ఏడాది క్రితం నాటి నిల్వల్లోంచి సరఫరా చేయడం అవి ముక్కి పోయినట్లు ఉండడంతో లబ్ధిదారులు వాటిని విక్రయించేందుకే సిద్ధపడుతున్నారు. పౌరసరఫరాల్లో దొడ్డు బియ్యం అందడంతో రేషన్ బియ్యం పక్కదారి వార్తలు పెరిగి పోయాయి. వాటిని తినడానికి ఇష్ట పడని లబ్ధిదారులు దళారులకు లేదా డీలర్ల వద్దే వాటిని కిలో రూ. 8కి అమ్మేస్తున్నారు. వాటిని మిల్లర్లు రూ. 18కి కొనిరూ. 28కి సీఎంఆర్ పేరుతో తిరిగి రీసైక్లింగ్ ద్వారా వినియోగదారులకు చేరుతున్నాయి. గత మూడు నెలలుగా జిల్లాలో 28 కేసులు నమోదుకాగా దాదాపు 580 క్వింటాళ్ల బియ్యం పట్టుబడ్డాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**